REGD. NO. A. 18

విడి ప్రతి 0-20 న. పై

శుక్రవారం 26-5-61

జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 33 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 21



నెల్లూరులో జరిగిన పోలీస్ టాటూ ప్రదర్శనాలలో వికసిత పద్మాకారంలో తీరిన వరంగల్ స్పెషల్ పోలీస్ దళం.

జిల్లాలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచార ప్రారంభం

17 స్థానాలు కాంగ్రెస్‌కు సంపాదించిపెట్టాలని శ్రీ గోపాలరెడ్డి

కమ్యూనిస్టును గెలిపించి ప్రత్యేకలాభమేమైనా పొందారా అని కోవూరు ప్రజలకు ప్రశ్న

"ఒక సంవత్సరంలోగా క్షీరసాగర మధనం జరుగబోతున్నది, అన్ని పార్టీలు ప్రజలవద్దకు రాగలవు. మరలా దేశంలోని 17 రాష్ట్రాలలో కాంగ్రెస్ జయిస్తుంది. శ్రీ నెహ్రూ నాయకత్వాన కాంగ్రెస్ ప్రభుత్వాలు వెలుస్తాయి" అని కేంద్ర గృహనిర్మాణసరఫరా శాఖామాత్యులు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు 23 తేది ఉదయం కోవూరుతాలూకా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. నెల్లూరుజిల్లాలో శ్రీ గోపాలరెడ్డిగారి వారంరోజులపర్యటన, యీ "రోహిణీ రుద్ర తాండవం"లో, యీ సభతో ప్రారంభమైంది. 1962 ఎన్నికలకు జిల్లాలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి యీ సభలోనే నాంది ప్రస్తావన జరిగినట్లు భావించవచ్చు.

'కోవూరులో పోటీచేయుటకు ఎవ్వరూ ముందుకు రాకపోతే నేనే పోటీజేస్తాను'—శ్రీ ఎ. సి.

ఈ సభకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఆనం సంజీవరెడ్డిగారు అధ్యక్షత వహించారు. శ్రీ సన్నపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు మంత్రికి, యితర నాయకులకు స్వాగత మిచ్చారు.

డాక్టరు గోపాలరెడ్డిగారు కేంద్ర మంత్రి అయినతర్వాత జిల్లాలో రాజకీయాలను ప్రస్తావించడం యిదే ప్రథమం. వారు సుదీర్ఘంగా పుపన్యసిస్తూ, దేశమంతా ప్రజలు కాంగ్రెస్‌ను వరించగా, నెల్లూరుజిల్లాలోని కొన్ని తాలూకాలలో కాంగ్రెస్‌ను వ్యతిరేకించడం ఆశ్చర్యకరంగా వున్నదన్నారు.

స్థానంవహించిన కోవూరుతాలూకా ప్రజలు; 1937 లోను ఆ తర్వాత 1946-లో కాంగ్రెసుకు అండగా నిలచిన కోవూరు ఓటర్లు, 1952 ఎన్నికలలో, 1955 మధ్యంతర శాసన సభ ఎన్నికలలో కాంగ్రెసును వ్యతిరేకించినందుకు డాక్టర్ గోపాలరెడ్డిగారు విచారం వెలిబుచ్చుతూ, ఏవో కొన్ని వ్యక్తిగత విభేదాలు తప్పిదాల కారణంగా కోవూరుతాలూకా వారు కాంగ్రెసును దూరం చేసుకోవడం తగదన్నారు. కోవూరుతాలూకా ప్రజలు కమ్యూనిస్టుపార్టీకిఓట్లిచ్చి, శ్రీబస్వారెడ్డిశంకరయ్యను

'జిల్లాకాంగ్రెస్ పెద్దలుకోరితే కోవూరు అభ్యర్థిత్వాన్ని స్వీకరిస్తాను'—శ్రీ దశరథరామరెడ్డి

దేశ సౌభాగ్యంకొరకు బ్రహ్మాండమైన ప్రయత్నం జరుగుతున్న నేడు, దాని సాఫల్యం కొరకు, కాంగ్రెస్ కనీసం పదేళ్లపాటయినా అధికారంలో వుండవలసిన అవసరం కలదన్నారు. కమ్యూనిస్టులుగాని, స్వతంత్రపార్టీ వారుగాని అధికారంలోకివస్తే దేశం చిన్నాభిన్నమైపోతుందని, దేశాభివృద్ధి కృషి కుంటుపడుతుందని వారు వుద్ఘాటించారు.

తాను హైదరాబాద్‌లోవున్నా, ఢిల్లీలోవున్నా కోవూరుతాలూకా వాస్తవ్యుడనేనని, దీనిని ఎవరూ విస్మరించలేరనిచెప్తూ, సత్యాగ్రహోద్యమాలలో జిల్లాలో అగ్ర

గెలిపించి ప్రత్యేకలాభాలేమైనాపొందారా? అని డా. గోపాలరెడ్డి ప్రశ్నించారు. కోవూరుతాలూకా ప్రజలు పూర్వపు ఓటమినుంచి ఉత్సాహాన్నిపొంది, కాంగ్రెసుకు విజయం చేకూర్చవలసినదిగా విజ్ఞప్తిచేశారు. మంచో చెడో కాంగ్రెసువాదిగా, మంత్రిగా కాంగ్రెసును గెలిపించి, మాతృసంస్థ గౌరవాన్ని కాపాడవలసిన బాధ్యత తనపైనగూడ వుందనిచెప్తూ, జిల్లాలో 17 సీట్లు కాంగ్రెసుకు సంపాదించిపెట్టాలని విజ్ఞప్తిచేశారు.

రాష్ట్రీ కాంగ్రెసు వ్యవహారాలనుగురించి ప్రస్తావిస్తూ, కొందరు తనను తొలగించాలని ప్రయత్నిస్తూ ఉంటారు. అదే తాను మంత్రిగా విడచి తప్పుకొనాలని జిల్లాకాంగ్రెస్ పెద్దలు కోరితే, మరి



కొందరు తాను తొలగించుకోనందుకు నిందించినారనిచెప్తూ, యీ తగాదాలకు తాను దూరంగా వుండినట్లు డాక్టర్ గోపాలరెడ్డి వెల్లడించారు. ఈ విభేదాలు చాల స్వల్పవిషయాలనీ, వాటికి మదింపు యివ్వ

జనిలేదని చెప్పారు. విభేదాలు శ్రీరాముని కాలంనుంచీ గలవన్నారు. కమ్యూనిస్టు పార్టీలో విభేదాలులేవా? అని డాక్టరు రెడ్డిగారు ప్రశ్నించారు.

ఏ. సి. సుబ్బారెడ్డి

తర్వాత శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ, వ్యక్తుల దోషాలవల్ల కాంగ్రెసుకు దూరం కారాదనీ, కాంగ్రెసుమీద ద్వేషం పెట్టుకోవడం దేశానికి ద్రోహం చేయడమే తుందన్నారు. సేవాతత్పరాయణులైనవారు మంచివారు అభ్యర్థులుగా సెలక్టు కావడానికి తోడ్పడవలసిందిగా కోరారు. కోవూరు నియోజకవర్గానికి అభ్యర్థులుగా శ్రీ రేబాల దశరథరామరెడ్డిలాంటి వారున్నారని సూచనప్రాయంగా తెలియజేస్తూ, యీసారి ఇక్కడ యెవరూ అభ్యర్థులుగా ముందుకు రాకపోతే తానే కోవూరులో పోటీచేయడానికి సంసిద్ధముగా వున్నానని చెప్పారు. శ్రీ గోపాలరెడ్డిగారు కోవూరును వదలి యితర నియోజకవర్గాలకు వెళ్ళడంవల్ల ప్రతిపక్షాలకు చులకన

—కొరవ 7-వ పేజీలో.

... నిర్మల ...

కాఫీపొడి - కాఫీగింజలు

రేట్ల వివరం : రూ. న.పై.

స్పెషల్ కాఫీపొడి	400 గ్రాములు	3—25
ప్లాంటేషన్ కాఫీపొడి "A"	400 గ్రాములు	3—00
హొటలు కాఫీపొడి	400 గ్రాములు	2—75

ప్యాకింగు 4 సైజులలో దొరుకును.

400 గ్రాములు, 200 గ్రాములు, 100 గ్రాములు, 50 గ్రాములు

నీలగిరి గుండు కాఫీగింజలు	1 కిలో	5—40
,, "A" బద్ద ,,	1 కిలో	5—10
రోబస్టా గుండు కాఫీగింజలు	1 కిలో	3—90

పై ధరలపైన సేల్సుటాక్సు వేయబడదు

వ్యాపారస్తులకు మంచి కమీషను యివ్వబడును

గ్రాములు : నిర్మల ఫోను : 280

నిర్మల కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు—నెల్లూరు

ఇండ్లస్థలం అమ్మబడును

వెల్లూరు కస్తూరికావిద్యాలయం ప్రక్కన వుండు పెట్రోలుబంకుకు ఎదురుగా మెయిను ట్రంకురోడ్డుకు తూర్పున వుండు ప్లాట్లు అమ్మబడును. వివరములకు:-

డాక్టర్ కె. అరుంధతి,
(మద్రాస్ ఐస్సైడ్‌కు ఎదురుగ)
నెల్లూరు.

మంచి ఇల్లు అమ్మకం

డోర్ నె. 74 ది, అత్తితోట అగ్రహారం
(రమణవిలాస్ ఎదురువీధి) - నెల్లూరు

యీ యిల్లు టౌన్‌కోడ్డుకు చాలా దగ్గర ఉంటూ, అన్ని పేటలు, రైల్వేస్టేషను, బస్ స్టాండ్లు, పాఠశాలలు, కళాశాలలు, కోర్టులు, కచ్చేరీలు పేటన్నిటికిమధ్య ప్రముఖమైన ప్రదేశంలో ఉంది. యీ యింటి నిర్మాణవిషయాల వివరాలను గ్రింది చిరునామా వద్ద తెలుసుకోవచ్చును.

వేదం రామప్రభువు.
74, అత్తితోట అగ్రహారం - నెల్లూరు.

సేవాసదనం హాస్టలు

ముదివర్తిపాళెం పోస్టు, నెల్లూరు తా॥

* * *

ఈ హాస్టలులో 1961–62 సం॥లో చేరడానికి వారు జూన్ 11 తేది లోపల అర్జీలు సెక్రటరిగారికి పంపవలెను. హరిజనులు, వెనుకబడిన జాతులకొరకు అన్నిజాతుల బాలురకు ఇందు ప్రవేశమున్నది. 1 వ ఫారమునుండి 5 వ ఫారము వరకు చదువు విద్యార్థులు అర్హులుగా పరిగణింపబడుదురు. వీరుగాక విలాంగులగు బాలురకు ఉచితభోజనము విద్యలకు ప్రత్యేక ఏర్పాటులుగలవు. అర్జీలు పెట్టుకొన్నవారు వారి స్వంత ఖర్చులమీద 16–6–61 తేది శుక్రవారం ఉదయం 8 గం॥ నుండి 12 గం॥వరకు హాస్టలు భవనములో కమిటీవారిచేత ఇంటర్వ్యూ చేయబడెదరు. అంతరు హాజరుకావలెను.

—యం. సుబ్రహ్మణ్యం,
సెక్రెటరి.

అమలాపురం డి॥ ము॥ కోర్టులో

యేలూరు అడిషనల్ సబు కోర్టు

S. C. 813 of 50 E. P. 417 of 60.

మహమ్మదాను రామశాధంశెట్టి—ట్రూ॥ వాది.
గరిమెళ్ళ వెంకటరమణ కామేశ్వరరావు
—ప్రతివాది.

ఈ సెంబరు డిక్రిబాకీకిగాను ప్రతివాది శా॥ యీ దినంప నుదవారించిన స్థిరాస్థిని పై కోర్టు వారివల్లను 12–6–1961 తేదిన ఉగలు 11 గంటలకు యాలము చేయబడును.

తూర్పు గోదావరిజిల్లా, అమలాపురం శా॥ అంబాజీపేట సబురిజిస్ట్రారులో చేరిన గంగల కుర్రిగారివం శా॥ యిజారాం మెరకు Ren. పర్వే నె 211/1 ది పూరా యు 1–04 ట్లు, నె 211/2 ది పూరా యు 0–96 ట్లు, 211/3 సెంబరు పూరా యు 2–33 ట్లు, నె 213/1 ది పూరా యు 3–44 ట్లు. వెరసి: యు 7–77 ట్లు భూమి, ఫలావృత్తములు పై కోర్టు O. S. నె. 61/1957 నుండి గరిమెళ్ళ అన్నపూర్ణమ్మ గారికి ప్రతివాది ఇవ్వవలసిన మనోవర్తి డిక్రిబాకీ, వారంటమలు ఖర్చులు రమారమీ రూ. 1200/- నిమ్మ 1–1–61 లగాయతు ప్రతి సంవత్సరం పాగా 1-కి రూ. 50/- లు చొప్పున మనోవర్తి యిప్పుకొనే కర్తవ్యమును ఏగలాటుగా యాలము చేయబడును.

ఏర్కారువాటరూ. 2000/- లు.

—ఎ. వెంకట్రావు—డి హెూ. అడ్వకేటు.

పెండ్లికట్నం రూ 58 లు

వింటగిరితాలూకా కందాంవారిపల్లి శ్రీ ఎద్దుల వెంకటరెడ్డిగారి కుమారుడు శ్రీ రాజగోపాలరెడ్డి, కోటపోలూరు శ్రీ వీరపరెడ్డి సుబ్బరామరెడ్డిగారి కుమార్తె సౌభాగ్యవతి సుజాతమ్మకు గత 28 తేది కళ్యాణాతి కృష్ణాపురమున జరిగిన వివాహసందర్భంలో వధూవరులపక్షంగా 'జమీందారైతు' కుమార్తె 58 లు విరాళమిచ్చి సాయపడినందుకు ధన్యవాదములు.

నూత్నదంపతులకు పరాత్పరుడు సర్వసుఖములనిచ్చి బ్రోచుగాక! —సం. జ. రై.

జమీందారైతు

శ్రీ ప్లవ, ఆధా జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి
26–5–1961 - శుక్రవారం

తూపిలి చెరువు

ఎన్ని దశాబ్దాలు దొర్లినవో, ఎన్ని మంత్రాంగాలు మారినవో, ఎన్ని అభివృద్ధికార్యాలు అమలుజరిగినవోగాని, స్వల్పమైన తూపిలి చెరువు పునర్నిర్మాణ కార్యంమాత్రం అలక్ష్యం చేయబడుతున్నది.

పునర్నిర్మాణానికి కాగల ఖర్చు దృష్ట్యా తూపిలిచెరువు స్వల్పమైనదేగాని, దాని ప్రయోజనంమాత్రం బహు విస్తృతమైనది. ఈచెరువు నెల్లూరుజిల్లా గూడూరుతాలూకా మారుమూలనవున్నది. దీనిమీద పదహారు గ్రామాలు అధారపడివున్నవి. ఎన్నోసంవత్సరాలుగా యీచెరువు దుస్థితిపాలైవున్నందున, బంగారు పండుతుండినదానిక్రింది భూములు బీడుపడి, రైతులునిత్యదరిద్రులై, గ్రామాలు బేచరాలై అత్యంత దీనస్థితిలో వున్నది ఆ ప్రాంతం.

వచ్చిన అధికారికంతా విన్నవించుకున్నారు: జిల్లాలో అడుగుపెట్టిన ప్రతిమంత్రిని తీసుకొనిపోయి చెరువు దుస్థితిని స్వయంగా చూపి, మొరపెట్టుకున్నారు; కాంగ్రెస్ నాయకులను, శాసనసభ్యులను ప్రార్థించారు. తూపలి చెరువునుగూర్చి జరిపిన సభలు, యిచ్చిన నివేదికలు, నడిపిన రాయబారాలు అసంఖ్యాకములు. దుర్భిక్షంతో, దరిద్రంతో బాధపడే ఆరైతులకు యీ ఆందోళనావ్యయమే మోయలేని భారంగా పరిణమించింది.

ఈ చెరువు పరవకాలువకు స్వర్ణముఖినది మీద వాకాడువద్ద ఆనకట్టకట్టి, ఫాలింగ్ షట్టర్లు నిర్మించగలిగితే తగినంత నీటిసరఫరావుండి తూపిలి చెరువుక్రిందిగ్రామాలు సస్యశ్యామలంకాగలవు. దీనికి కోట్లు వ్యయంకాదు; పదిలక్షలలోపు వుంటుంది. మధ్య తరగతి క్రిందకుగూడా రాని యీ చెరువు పునర్నిర్మాణాన్ని యింతకాలం అశ్రద్ధచేయడం ప్రజాప్రభుత్వానికి తగని పని. ప్రతి పరిక్షా సమయంలోగూడా తమ అండనవుంటూ, తమ ప్రతినిధిని ఎన్నుకుంటూ, సంక్షేపట్ల భక్తివిశ్వాసాలను కల్గివున్న ప్రజలకోర్కెను యింత నిర్లక్ష్యం చేయడం కాంగ్రెస్‌ప్రభుత్వానికి పాడిగాదు.

ఇటీవల గూడూరుతాలూకా రాజకీయ మహాసభకు కోటకు విచ్చేసిన అర్థమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు తూపిలిచెరువు ఆందోళన తనహృదయానికి నాటుకున్నదని ప్రకటించి, అస్కిము పరిశీలనలో వున్నదని హైదరాబాదునుండి వ్రాశారు. మొన్న 24 తేది కేంద్రమంత్రి డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారిని బాలిరెడ్డిపాళెం ఆహ్వానించి ఈచెరువునుగూర్చి విన్నవించుకున్నారు. అంతకుముందు ఉమ్మడి మద్రాసురాష్ట్రంలోగూడా శ్రీ ఎ॥. రంగారెడ్డిబోటి మంత్రులుగూడా వీరి మొరను స్వయంగా ఆలకించారు. మొరాలకించడమేగాని, పనిజేయడంమాత్రంలేదు. వేలకోట్లధనం అభివృద్ధికార్యాలపై వెచ్చింపబడుతున్న నేడు స్వల్పవ్యయము, బహుళ ప్రయోజనములకల తూపిలి చెరువువంటి చిన్నస్కీములను తలపెట్టకపోవడం మన ప్రణాళికల అవాస్తవిక దృక్పథానికి ప్రబల నిదర్శనంగా వుంటుంది. ఇన్ని సంవత్సరాలపాటు ఈరైతుల ఆందోళనలోని న్యాయాన్ని, ధర్మాన్ని, అవసరాన్ని కాంగ్రెస్‌ప్రజాప్రభుత్వం గుర్తించలేకపోవడం అవమానకరమైన విషయం. ఇంకాగూడా ఈవిషయంలో ప్రభుత్వం ఆలస్యంచేయకుండా, వెంటనే తూపిలి చెరువు పునర్నిర్మాణానికి ఎస్టిమేటు తయారుచేయించి, దానినామోదించి, నిర్వాణానికి పూనుకొని, ఆ రైతుల ఋణం తీర్చుకోవలసిందిగా కాంగ్రెస్‌ప్రభుత్వాన్ని కోరుతున్నాము. దానికి అవసరమైన మొత్తం స్వల్పంకాబట్టి అదితృతీయ ప్రణాళికలో చేరలేదనే అభ్యంతరంగూడా వుంటబోదు.


నెల్లూరు సూపరింటెండింగు ఇంజనీరుగారు దీనివిషయంలో శ్రద్ధ కనుపరచి, యీ చెరువు ప్రయోజనాన్ని, నిర్మాణావసరాన్ని ప్రభుత్వానికి నచ్చజెప్పగలిగితే, ప్రభుత్వం దానిని వెంటనే ఆమోదించగలదని మా అభిప్రాయం. వారు యీవిషయంలో ఆ మాత్రం శ్రద్ధాసక్తులు ప్రదర్శించకపోరని మా విశ్వాసం.

—

వార్తలు-వ్యాఖ్యలు



ఆంధ్రకేసరి అస్తమించి ఆర్నెల్లే కాలంగడచినా ఆంధ్రరాష్ట్రానికి ఆయన ప్రతిపాదించిన ప్రధాన కార్యక్రమాలు, ఆయన ఆశయాలు, ఆయన ప్రవర్తనా విధానం ఆంధ్రులకు తీర్థయాత్రా పవిత్రమైనవి. ఆయన ఆశయాలను, ఆయన ప్రవర్తనా విధానాన్ని ఆంధ్రులు ఎన్నటికీ మరువరాదు. ఆయన ఆశయాలను, ఆయన ప్రవర్తనా విధానాన్ని ఆంధ్రులు ఎన్నటికీ మరువరాదు. ప్రజాస్వామ్యానికి ఆయన ఆశయాలు, ఆయన ప్రవర్తనా విధానం ఎంతో అవసరం. ఆయన ఆశయాలు, ఆయన ప్రవర్తనా విధానం ఆంధ్రులకు



● నజర్-మార్షల్‌టిటోతో తాటస్థ్యఉద్యమానికి ప్రధాని నెహ్రూ తప్పక చేయూత నివ్వగలడు
● 'జోక్యం నాస్తి' నిరంకుశులకు రాదారి చీటి
● కాస్ట్రోతీసివేత కేవలం కెన్నడీ చర్యకారాదు

ఢక్ఫపట్టిపాడి – ఈ కార్యం కలిసి సంభాషించడానికి అంగీకరించారట. ఏ సమస్య మీద ఏమని చర్చించుకుంటారో వారికే ఎరుక, ఆ పరమాత్మునికెరుక.

పెద్ద బిడ్డకి తోచకపోతే ఇతరులైనా తెలియచెప్పవలెగదా! ఐతే, ఈ చెప్పేవారు కేవలం తమ కూటంలోని ఆప్తులైతే, ఇష్టం వుంటే వింటారు లేకుంటే వినరు. తమ పల హాను పాటించని శ్వేత భ్రాతలను బహిరంగంగా బంధుకోటిలోనివారు విమర్శించలేరు. ఇప్పుడిప్పుడు కొంచెం కొంచెంగా చుట్టకర్కాలు విమర్శ పెద్దగా వలుగుడు వినోటట్లు వెల్వడుతున్నప్పటికీ, అతిక్లిష్ట సమస్యలందు-ముఖ్యమైన ప్రాపంచిక వ్యవహారములందు గట్టి విమర్శ సాధ్యం కాదు.

అందువలన తటస్థులైనవారు యిందుకు పూనుకున్నారు. వీరు యిట్టి ప్రయత్నం చేయడమే లోకానికి మంచిదని ఈ శీర్షికలో ఆశేక పర్యాయములు సూచించి వుంటిమి.

ఈ భూమండలం సమస్యల పరిస్థితి ఆఖరుకు ఏ దశకు వచ్చినదంటే, అగ్రిరాజ్యాల కలయిక లేనిదే ఏదీ పరిష్కారం కాదు. ఇందుకు కారణ మేమనగా అన్ని జగడములలోనూ వీరి హస్తలాఘవం వుంటున్నది. కెన్నెడీ హయాం అమెరికాలో వచ్చిన తర్వాత ఆయన-క్రూషేవ్‌లు కలిసి అన్ని సమస్యలను సామరస్యంతో చర్చించుకోగలరని లోకానికి కొంత నమ్మిక కలిగింది. ఇప్పుడది ఆమాంతం ఎగిరిపోయింది.

ఇక ఈ కహిల్యాన్నిద్దరు కలిసి నా 'శేపాయలెస్స – గడదాయలెస్స' స్థాయిలోనే వీరి సంభాషణ నడవగలదు. అంతకు మించగలదని మాకు తోచదు.

ఇట్టి పరిస్థితిలో తటస్థులు స్వతంత్రంగా ఆలోచించి తమ ఒత్తిడిద్వారా పెద్దలను దారికి తేటానడం ప్రశంసనీయం.

ఎవరీ తటస్థులు? వీరికి నాయకులెవరు? ప్రెసిడెంటు టిటో, నాజర్ మహాశయులు తటస్థకూటమిని రాబించి, ప్రపంచ సమస్యలను అందులో చర్చింపజేయ బూనుకున్నారు. వీరి ఆహ్వానాన్ని ఇంతవరకు 19 దేశాలంగీకరించినవట. 23 దేశాలకు ఆహ్వానాలందినవి.

ఆహ్వానాలందుకున్న దేశాలలో యివి గలవు: ఆఫ్ఘనిస్తాన్, యెమెన్, మెక్సికో, వెనిజులా (ఈ కంస్థల ప్రాసేసమయానికి ఈ దేశాల సమాధానమీయలేదు కాని, వీటి చరిత్రనుబట్టి అవి అందుకు మొగ్గగలవనే మా అభిప్రాయం.) జూన్ మాసం మధ్య ఆహ్వానం అందిన దేశాల రాయబారులందర్ని (కెయిరో లోకల్లి సమాఖ్యలోని వారిని) సమావేశపరచి వారితో ప్రధమంగా ప్రతిపాదికలు చర్చిస్తారు.

ఇందులో ఇంకా ఎక్కువగా ఆసియా, ఆఫ్రికా, యూరోపు దేశాలను కల్పుకుంటే బాగుండునని అభిప్రాయం కద్దు. కాని ఈ దేశాలు చాలవరకు పర్మ్యగర్భమైన తాటస్థ్యాన్ని అవలంభించినవేగాని పరిపూర్ణంగా స్వతంత్ర పరాలను ఎగురవేసినవి కావు గనక ఈ దశలో వాటిని ఎందుకు పిలవడం అనే యోచనకూడా వున్నది.

స్పష్టంగా తటస్థులు, స్వతంత్రులు అయినవారు ప్రథమంలో కలిసి తాటస్థ్యపు తాత్పర్యాన్ని పునఃచర్చించి నిశదీకరిస్తారు. సెప్టెంబర్ ఆగస్టు లేక సెప్టెంబర్ మాసంలో జరిగే పెద్ద సభకు ఎక్కువమందిని పిలువవచ్చును.

ప్రథమ సమావేశంలో (ప్రాథమిక చర్చల సమావేశంలో) పాల్గొనడానికి యీ దేశాల నుంచి ప్రతినిధులు రావచ్చును. (ఆ ప్రతినిధులు ఆ దేశాల కెయిరోస్థావర రాయబారులు కావచ్చును): ఇండియా, నేపాళం, బర్మా, ఇండోనీషియా, సింహళం, సౌదీఅరేబియా, ఎతియోపియా, ఘన, గినీ, మాలీ, మొరాకో, క్యూబా, బ్రెజిల్, వెనిజులా, ఐర్లాండ్.

మలయా, నైజీరియా, లైబీరియా, స్వీడెన్, ఫిన్లాండ్, ఆస్ట్రియా దేశాలను విశ్వసంగతి చర్చలో వున్నదట. ఈ దేశాలలో మొదటి మూడు ప్రాంతంలో కక్షద్వయంలో ఒకదానికి సన్నిహితంగా వుంటున్నవి. స్వీడెన్, ఆస్ట్రియా దేశాలు వ్యక్తిత్వంగలవి. ఫిన్లాండ్ యీ రెండు దేశాలమధ్య వుంటున్నది.

ఈమధ్య మళ్ళీ బాండుంగ్ సమావేశం వంటిది కావలెనని ఇండోనీషియా అధ్యక్షుడనివుండెను. ఇక, దీనితో ఆ ప్రస్తావన మూలబడినట్లే. సుకర్ణోండు సైతము పైనచెప్పిన సభకు రానున్నాడు.

ప్రస్తుతమాయన (నిత్యసంచారవ్రతుడీయన) లాటిన్ అమెరికాలో సత్కారాలు పొందుతూ తిరుగుతున్నాడు. కొన్నాళ్లు రష్యా, మరికొన్నాళ్లు అమెరికా యీయన సంచారకార్యక్రమాన్ని జాగ్రత్తగా నడుపుతూవుంటారు. దేశాన్ని మిలిటరీనేతలకు అప్పగించినవాడై ఈ నియంత హాయిగా, నిశ్చింతగా లోకసంచారం చేస్తుంటాడు.

ఆయన నింతటవదలి మళ్ళీ మన తటస్థుల సభకు వస్తాం. దీనివిషయమై శ్రద్ధవహించి ముందడుగు వేయవలెనని మన నెహ్రూతో తత్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ విజ్ఞప్తి చేసినాడు. అప్పటినుంచీ మన ప్రధానిమనసులో ఆవిషయం వున్నది.

దీనిని గనీ ఒకకూటమిగాచేస్తే అది మళ్ళీ కరుడుగట్టి తనిసమస్యలను కొన్నిటిని సృష్టిస్తుందని మనప్రధాని భయం. ఒక సమస్యమీద విశాలంగానవీలైనంతమందిని యొక్కవగా ప్రోగుచేయడం ఆయన మతం.

అదివుత్తమం. కాని, ఇప్పటి పరిస్థితులలో గట్టిగా చెప్పగల తటస్థులంతాకూడి ఒకమాట చెప్పకపోతే లాభంలేదు. అందువలన దీనిలో మన ప్రధాని కలిసిరాకమానడు.

నెహ్రూ యందు దృష్టి యొక్క లక్షణములున్నవిగాని వినయ సంపన్నుడుగావడంచేత నజర్ వలె చొరవచేసుకుని దూకజాలడు.

— కొరవ 10-వ పేజీలో

అమెరికాలో జాత్యహంకారం

నాలుగేళ్లక్రితం ఆర్కన్‌సాస్ రాష్ట్రంలోని లిటిల్‌రాక్ జగత్ప్రసిద్ధి చెందింది; ఈ నాడు అలబామాలోని లోని మాంట్‌గోమరి విశ్వఖ్యాతి నందుకుంటున్నది. ఎందులో? జాత్యహంకారాన్ని ఆరాధించడంలో, నాగరిక ప్రపంచంచేత నగుబాట్లు కావడంలో.

అమెరికాలోని దక్షిణాదిరాష్ట్రాలలో, యీ తెగులు యింకా పోలేదు. తెల్లవారితో నల్లవారు ఎచ్చటా కలువకూడదు. స్కూళ్లు, బస్సులు అన్నీ నల్లవారికి నిషేధమే. నల్లవారు దీనిని సహించలేదు. సత్యాగ్రహం ప్రారంభించారు. చిత్రహింసలకు గురియవుతున్నారు. అయితే వీరిని సమర్థించే తెల్లవారూవున్నారు. కెన్నడీ వీరి అండన వున్నాడు. అంతకు ముందు న్యాయం వీరివైపునవుంది. విజయం వీరిదికాక తప్పదు.

ఈ వారం లో మన దేశం

సిల్చార్ కాల్పులు

గత ఏడాది జులై మాసంలో జరిగినట్లే అస్సాంలో కల్లోలములు మరలా తలెత్తడంవిచారకరం. బెంగాలీని రెండవ అధికార భాషగా గుర్తించాలని, కచార్ సంగ్రామపరిషత్ ఆధ్వర్యాన సాగుతున్న ఆందోళన సందర్భంలో యీ నెల 19 తేదీన సిల్చార్‌లో ప్రదర్శనలు జరుగగా పోలీసువారు తుపాకులు పేల్చడం, 11 మంది ప్రాణాలు కోల్పోవడం సంభవించింది. అస్సాంరాష్ట్రాన్ని భాషాసమస్య కట్టి పీడిస్తున్నది. అస్సామీతోపాటు ఇతర భాషలు, ముఖ్యంగా కచార్‌జిల్లాలో బెంగాలీభాష, కొండప్రాంతాలలో కొండజాతుల భాషలనేకం వాడుకలో వున్నవి. అస్సాంలో అస్సామీ అధికారభాషగా వుండాలనే విషయంలో యెవరికీ ఆక్షేపణలేదు. బహుళ సంఖ్యాకులు మాట్లాడే భాష కూడ అదే. కాని రాష్ట్రంలోని యితర భాషావర్గాలు ముఖ్యంగా బెంగాలీలు హర్షించేట్లుగా చేసుకోలేపోవడంవల్లనే ఈలాంటి దుస్సంఘటనలకు అస్కారమేర్పడుతున్నది. అస్సామీ భాషను అధికారభాషగా చట్టాన్ని రూపొందించే సందర్భంలో, బెంగాలీలను, కొండజాతులను సంతృప్తిపరుస్తానని ముఖ్యమంత్రి చాలిహా హామీ యిచ్చాడేగాని, యీ భాషా వివాదాన్ని యిప్పటివరకు పరిష్కరించ లేదు. భాషా దురభిమానంతో అల్పసంఖ్యాక భాషావర్గాలను అస్సామీలు నిర్లక్ష్యం చేయడం న్యాయం కాదు. జిల్లా స్థాయివరకు బెంగాలీకి ప్రాధాన్యం యివ్వమని కచార్ సంగ్రామపరిషత్ కోరడం సమంజసంగాని, రాష్ట్రమంతటా అస్సామీతో సమానస్థాయిని బెంగాలీభాషకు యివ్వాలనికోరడం న్యాయం కాదు. రాష్ట్రప్రభుత్వం ఒక న్యాయాధికారిచేత విచారణ జరిపించడంతోనే సంతృప్తి చెందక కొండజాతులను, బెంగాలీలను తృప్తిపరచేవిధంగా అస్సాం ప్రభుత్వం యీ భాషాసమస్యను పరిష్కరించాలె. ఈ సరిహద్దు రాష్ట్రం ఎప్పుడూ కల్లోలితంగా వుండడం దేశానికి క్షేమకరంగాదు.

—కొరవ 11-వ పేజీలో.

బుచ్చిరెడ్డిపాళెం పంచాయతీ టెండరునోటీసు

పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే 29—5—61 తేదిన సాయంత్రం 4 గంటల వరకు యీ క్రింది పనులకు సీలు వేసిన టెండర్లు తీసుకొనబడును. ప్రతి టెండరువెంట నిర్ణయించిన ధరావత్తు చెల్లించి పొందిన రసీదుజతపర్చ పంపవలెను. ఇతర వివరాలు ఆఫీసుపనిచేయు కాలంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారివద్ద తెల్సుకొనవచ్చును.

పనివివరములు :	ఎస్టిమేటు మొత్తం :	ధరావతు :
(1) మలిదేవిపై వంతెననిర్మాణము - తాలూకాబోర్డు	రూ. 18,000/-	రూ. 900/-
(1) వైశ్యవీధి — —	రూ. 3050/-	రూ. 155/-
(2) కోమేరు తూర్పు, పడమర వీధులు	రూ. 2950/-	రూ. 150/-
(3) దొడ్లవారివీధి —	రూ. 2250/-	రూ. 115/-
(4) మంగలపాళెం మెయిన్ వీధి —	రూ. 3000/-	రూ. 150/-

—వి. కృష్ణయ్య, బి. ఎ. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
బుచ్చిరెడ్డిపాళెం పంచాయతీ - నెల్లూరుజిల్లా.

అశోకా రాయల్ టాల్క్ పౌడర్ డీలక్స్ నూతనోత్సాహానికి, మరులు గొలుపు పరిమళానికి



నేలాది సినీతారలు, సౌందర్యవతులు ఈ అపూర్వమైన రాయల్ టాల్కు పౌడరు, డీలక్స్‌ను ఉపయోగించి, వారి సౌందర్యమును పెంపొందించుకొనుచున్నారు.

విజయా కెమికల్సు
35, క్లెమెన్స్ రోడ్డు,
పురుషవాకం - మద్రాసు-7.

స్టాకిస్టు:- రమా ఏజన్సీస్ - నెల్లూరు

VIJAYA TUTORAL COLLAGE

LAKSHMIPURAM.
NELLORE.

Andhra Matric Examination March 1961 result 75% Efficient coaching is given in this College.

Class work for Matric (Sept) has already been started.

S.S.L.C. (March & October) classes will begin on 22nd June 1961.

P U.C. Classes will begin on 10th June 1961.

Nellore 20-5-61 — D. VIJAYAM, Principal.

ఎరువు ఏలం నోటీసు

* * * *

1960-61 సంవత్సరములో క్రిష్ణాపట్నం, వరుకూరురోడ్డు డిపోలలో తయారుచేయ బడిన 27.93000 ఘన అడుగుల విస్తీర్ణముగల ఎరువును 500 ఘన అడుగులలాట్లుగ విభజించి 29-5-1961 తేది సోమవారం ఉ॥ 9 గం. నుండి మునిసిపల్ ఆఫీసురొద్ద బహిరంగముగ ఏలము వేయబడును. లాటు 1-కి రూ. 5 లు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొన వలయును. యేలము షరతులను మునిసిపల్ ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొన వచ్చును.

—కమీషనరు,
మునిసిపల్ ఆఫీసు, నెల్లూరు.
20.5.1961 తేది

బనగానిపల్లె డి॥ ము॥ కోర్టులో

O. S. 93 of 60. E. P. 339 of 60.

కాముల బాలనాగిశెట్టి —D. H.
ఉప్పరి వెంకటమ్మ వగైరా —J. Ds.

పై నెంబరులో ప్రతివాదుల తా॥ క్రింద కనబరచిన స్థిరాస్తులు దాఖలా ఆస్తులను 7-6-1961 తేదీన పగలు 10 గంటల నుండి యేలము వేయబడును.

బనగానిపల్లె సబ్ తాలూకా పాతపాడు గ్రామంలోని 1 to 3 ప్రతివాదుల స్వాధీనంలోని భూముల వివరము:-

వా॥ పుంజ	50/1	2-95	2.9.0 చొటచేను
యా॥ పుంజ	305/2	0-92	1.1.0
వా॥ పుంజ	346/2	4-14	1.4.0

కొండమిట్లచేను.

—వి. నాగయ్య - డి. హో. వకీలు.

కొవ్వూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 641 of 49. E. P. 1094 of 60.

కుందుల వెంకటాద్రి —డిక్రీహోల్డరు.
కంచుమర్తి పార్థసారధిరావు వగైరాలు —జడ్జిమెంటు డెటరు.

యీ నెంబరు డిక్రీబాకీగాను జె. డి. తా॥ జప్తు అయి యేలముకు వచ్చిన కల్యాణపల్లి గ్రామము తా॥ చ. గ. 1400 లు పాటచేసిన భూమి యీ యేడు కోర్టుల పనివేళ్లలో 20-6-1961 తేది పగలు 10 గంటలకు యేలము వేయబడును.

—అకెళ్ల సూర్యసత్యసుబ్రహ్మణ్యం, డి. హో. వకీలు.

ఇతర జిల్లాలు

శృంగేరీ పీఠంతో వైశ్యుల వివాదానికి స్వస్తి

—★—

విజయవాడలో శ్రీ శంకరాచార్యులకు ఘనసన్మానం

విజయవాడ కన్యకాపరమేశ్వరి సత్రంలో యీ నెల 19 తేది శృంగేరీపీఠాధిపతికి విజయవాడ ఆర్యవైశ్యసంఘంవారు ఘనసన్మానం జరిపారు. ఆ సందర్భంలో ఆర్యవైశ్యసంఘ ఉపాధ్యక్షులు శ్రీ బచ్చు వెంకటేశ్వర్లుగారు చిరకాలంగా వైశ్యులకూ, శృంగేరిపీఠానికి ఏర్పడిన వివాదం సమసిపోయిందని ప్రకటించారు.

వైశ్యులకు, శృంగేరిపీఠానికి 65 ఏండ్లక్రితం ఒక వివాదం యేర్పడింది. 1896 లో పీఠం పేరుతో "ఆర్యవైశ్య వేదోక్తక్రియావ్యవస్థ విచారము" అనే గ్రంథం వెలువడింది. వేదాధ్యయనమునకుగాని వేదా వేదోక్తకర్మాచరణకుగాని వైశ్యులు అనర్హులనే సిద్ధాంతం ఈ గ్రంథంలో పేర్కొనబడింది. అప్పటినుంచి వైశ్యులు శృంగేరిపీఠంపట్ల వ్యతిరేకభావం ప్రదర్శిస్తూ, పూజాదికములు సమర్పించడం మానివేశారు. ఇటీవల శృంగేరీపీఠాధిపతులు నెల్లూరు, గుంటూరు, హైదరాబాద్ ప్రాంతాలలో పర్యటించిన సందర్భంలో పీఠాధిపతిని బహిష్కరించడం, నెల్లూరులో హర్తాలు జరపడంవరకు పరిస్థితి విషమించింది. పై సందర్భంలో పై గ్రంథములోని వైశ్య వ్యతిరేక సిద్ధాంతమును ఖండించవలసినదిగా ఆర్యవైశ్యసంఘంవారు కోరినప్పుడు, ఆ గ్రంథ ప్రచురణకు తాను బాధ్యులు కావని, ఆసిద్ధాంతాన్ని తాను సమర్థించడలచలేదని పీఠాధిపతి వివరించినా, వైశ్యులకు సంతృప్తి కలుగలేదు. కాని విజయవాడ సన్మానంలో పై గ్రంథ విషయాలను పట్టించుకోవద్దని, ఆ గ్రంథ ముద్రణకు శృంగేరీపీఠం ఆమోదముద్ర లేదని, బ్రాహ్మణ క్షత్రియులకువలెనే, వేదాధ్యయనమునకు, వేదోక్తవిధుల ఆచరణకు వైశ్యులకు అర్హతలు కలవని స్పష్టంచేశారు. ఈ స్పష్టీకరణ వైశ్యులలోగల అపోహలను తొలగించి పీఠాధిపతిని ఘనంగా సన్మానించుటకు దోహదం చేసింది.

గుంటూరు మంచినీటి సరఫరా

గుంటూరు పట్టణంలో మంచినీటి సౌకర్యం లేని ప్రాంతాలకు రు 13 లక్షల 30 వేల ఖర్చుతో నీటి సౌకర్యం కలుగజేయడానికి పంపులు వేసే కార్యక్రమాన్ని పురపాలక సంఘం ప్రారంభించినదని స్పెషలాఫీసరు శ్రీ టి. నరసింహస్వామి ప్రకటించారు. పట్టణంలోని లక్ష్మీపురానికి, సాంబశివపేటకు, రామనామ క్షేత్రానికి, మార్కెట్ ప్రాంతానికి, అంటురోగ నివారణ ఆస్పత్రి రోడ్డు, ఏటుకూరురోడ్డు ప్రాంతాలకు, ఆనందపేట అగ్రహారానికి మంచినీరు సరఫరా చేయబడుతుంది. మెయిన్ పంపులను ఏ ప్రదక్షిణ రానికి లాన్ చెస్టర్ రోడ్ కూ విస్తృతం చేసి పథకానికి అంచనాలు తయారవుతున్నాయట.

గుంటూరు పట్టణ జనాభా 1 లక్ష 87 వేలు. నీటి ప్రమాణం 1 లక్ష 40 వే.

మందికి మాత్రం యీ పథకం ఉపయోగపడుతున్నదట.

ఇంకా పట్టణాభివృద్ధికి తీసుకుంటున్న యితర కార్యక్రమాలనుగూర్చి, స్పెషలాఫీసరు వెల్లడించారు.

ఉయ్యూరు పాలీటెక్నిక్

ఉయ్యూరులోని పాలీటెక్నిక్ ను విజయవాడకు మార్చుచేయరాదని, పాలీటెక్నిక్ కార్యాచరణ సంఘం తరపున శ్రీయుతులు జి. పూర్ణచంద్రరావు, వి. వీరభద్రరావు, వై. రామమూర్తిగారలు గత నెల 16 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యను కలుసుకొని కోరారు. ఇదివరకే నిరసనగా జరిగిన హర్తాల్ గురించి; అసలు యీ పాలీటెక్నిక్ ను విజయవాడకు తరలించాలని విజయవాడవాసులు కోరడంలేదని, ఉయ్యూరు రాజావారి విరాళంతో గత 16 ఏండ్లుగా యీ సంస్థ యిక్కడ పనిచేస్తున్నదనీ, కాగా దాని నిప్పుడు మార్చుచేయడం తగదనీ, చెప్పారు. ముఖ్యమంత్రి తన సానుభూతి తెల్పి, విద్యామంత్రినికూడ కలుసుకొనమని రాయబార వర్గానికి సూచించారు.

చేనేత నేతల చిరాకులు

తిరుపతి కొండమీద శ్రీ వెంకటేశ్వరుని సన్నిధిలో పనసచెట్ల నీడలలోవున్న రహదారి బంగళాలో చేనేతమంత్రి శ్రీ కొండా లక్ష్మణగారి అధ్యక్షతన జరిగిన చేనేత సలహాసంఘ సమావేశం నుండి ఆంధ్ర చేనేతనేతలు శ్రీయుతులు వీరభద్రరావు, బసవరాజు, ప్రగడ కోటయ్య, దామెర్ల రమాకాంతరావు, అక్కల కోటయ్య, సందా నారాయణప్ప, పాల వెంకటసుబ్బయ్య ప్రభృతులంతా మంత్రిమీద అలిగి నిష్క్రమించారు.

11 లక్షల 14 వేల నష్టంతోవున్న తెలంగాణా చేనేత సంఘాన్ని ఆంధ్ర సంఘంతో చేర్చడంలో మంత్రివైఖరికి నిరసనగా యీ వాకౌట్ జరిగింది. పాక్షికుడైన యీ మంత్రినుండి చేనేత శాఖను వూడబెరికి మరొకరికివ్వవలసిందిగాగూడా ఆనేతలు ముఖ్యమంత్రిని కోరుతూ ప్రకటన గావించారు.

—కొరవ 10-వ పేజీలో.

రైతు లోకం...

మిడుతల దండు : కొన్ని విశేషాలు

మళ్లీ మనదేశానికి మే లేక జూన్ నెలలో మిడతలదండు రానున్నదని అందరూలోని మిడుతల నిర్మూలన పరిశోధనా కేంద్రంవారు హెచ్చరిక చేశారు. మన భారతదేశంలో మే, జూన్ నెలల్లో ఈమిడతల బెడదసాధారణంగా వుండేదే. అయితే ఇవి పెద్దదండువలె వచ్చాయంటే పెద్ద ఉపద్రవమే. పచ్చని పంటచేలన్నీ పాడైపోతాయి. పంటచేలదాకా ఎందుకు? పచ్చనిచెట్టుమీద అవి వాలాయంటే ఆ చెట్టు అగ్గిదెబ్బతిన్నట్లు వాడి నిర్జీవమైపోతుంది. మిడతలదండుకంటె పెద్దతెగులు రైతులకు మరొకటిలేదు.

ఎడారి మిడత

ఇది ఎడారి మిడత, అంటే ఇసుకఎడారులు దీని నివాస స్థానములు. అయితే ఇది ఆ ఎడారులలోమాత్రమే వుండిపోదు. దేశంలో ఇతరప్రాంతాలకుకూడా పోతుంది. ఒక్కొక్కప్పుడు మరొక దేశానికికూడా పోవడం కద్దు. పలుదేశాలకు మహామారిగా పరిణమించవచ్చు. కనుకనే దీనిని అంతర్జాతీయ అరిష్టమని అన్నారు. ఇండియా, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, అరేబియా, ఇరాన్, ఇరాక్, ఆఫ్రికా దేశాలలో మిడతలదండ్లు తరచు కన్పిస్తుంటాయి.


సంతతి వృద్ధి

ఎడారిమిడత భూకీటకము. దీన్నిమాస్త్రీ... గురోన్పదుస్తాంది. సూటితో ఎటువంటి నైనాసైనా కొరికివేయగలదు. అసలు దీనికి ... ప్పారివైతే స్పష్టాన్నము. ... వుండదు. ... కావాలి. ఒకటే ఆరాటాము, పెద్దను వుండాలి. ఆడమిడత ఇసుకనేలలో తేమగా గరికనేలలో తడపకు 40 మొదలు 120 వరకు గుడ్లుపెడుతుంది. అలా మధ్యమధ్య ఒకవారం వ్యవధితో ఏడెనిమిదిమార్లు గుడ్లుపెడుతుంది. తర్వాతరోజులలో అగుడ్లు పిల్లలవుతాయి. పిల్లమిడతలు నల్లని గండుచీమలవలె నేలపై పాకుతూపోతాయి. పెరిగేకొద్ది వాటి నల్లని శరీరంపై పసిమి, ఆకుపచ్చ పసిమి, గులాబీరంగుల మచ్చలు ఏర్పడతాయి. ఈ పిల్లలన్నీ గుంపుగా పాకుతూ పోతాయి. దారిలో ఏ ఆకు లభిస్తే దాన్ని తింటూ ప్రయాణం సాగిస్తాయి. అలా పోతూండగా క్రమేణా వాటికి రెక్కలువస్తాయి. అప్పుడు అవికూడా ఎగిరే మిడతలవుతాయి. వాటి రంగు కొంచెం ఎర్రదనాలకు తిరుగుతుంది. మరికొలుగువారాలలో పసిమి లేదా సీసపు రంగుకు మారి అవికూడా గుడ్లుపెట్టగలవి అవుతాయి. ఇలా వీటి సంతతి కొనసాగుతూ వృద్ధిఅవుతుంది.

దండు ప్రయాణం

ఈ మిడతలు సాధారణంగా పగటిపూటే ఎగురుతాయి. పొద్దుగూకేటప్పటికి ఎక్కడో ఒకచోట దిగి ఆ రాత్రి అక్కడ నిద్రచేసి తెల్లవారగనే మళ్ళీ ప్రయాణంఆరంభిస్తాయి. అయితే చలిగావున్నా లేక మబ్బులుపట్టివున్నా అవి ఎగరవు. ప్రయాణంమాటే పెట్టవు. బద్ధకంగా అలాగే పడివుంటాయి. ఎగిరాయంటే గంటకు 13 మైళ్ళచొప్పున ఒక రోజులో 40 మొదలు 70 మైళ్ళ వరకు ప్రయాణంచేస్తాయి. ఒక్కొక్క దండు దాని ఆవాసస్థానంనుంచి 500 మైళ్ళ దూరం

— కొరవ 8-వ పేజీలో.



రవీంద్రుని శతవార్షిక జయంతి సభలు

కావలి బహుళార్థ సాధక పాఠశాలలో పంచాయితీ హెడ్మాస్టరు శ్రీ వి. రామస్వామి రావు అధ్యక్షతన రవీంద్రుని శతవార్షిక జయంతి వైభవంగా జరిగింది. ప్రొఫెసర్ ఆర్. రామచంద్రరావు, శ్రీ కేవరి సుందర రామశర్మగారలు వ్యక్తిగత వైశిష్ట్యాన్ని వివరించారు. ప్రాథమిక పాఠశాలల బాల బాలికలు వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యుత్ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. వి. డి. ఓ. శ్రీ యం. రామస్వామి రెడ్డి బహుమతులు పంచారు.

ఉదయం గురుదేవుని పూజతో వుత్సవం, పిల్లలకు మిఠాయి పంపిణీ జరిగాయి.

—జి. యస్. నారాయణమూర్తి

* * *

వెంకటాచలం పంచాయతీసమితి అధ్యక్షుడు, వెంకటాచలంలో, సమితి అధ్యక్షుడు శ్రీ రామిరెడ్డి దశరథరామిరెడ్డి అధ్యక్షతన విశ్వకవి శతవార్షికజయంతి జయప్రదంగా జరిగింది. జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ వల్లి భాగ్యనం, తరువాత ఉపకార్యదర్శి శ్రీ యస్. వెంకటరాజు, విడిసంటపాళెం హైస్కూలు హెడ్మాస్టరు ఏ. పరమేశ్వరరావు ప్రభృతులు గురుదేవుని కీర్తిని కొనియాడారు. వి. డి. ఓ. శ్రీ యం. శంకరయ్య వందన సమర్పణం చేశారు. ప్రథమాంతరం డాక్టరు వి. రామోదరం (నూడూరు) గారి కుమార్తెలు చిరంజీవులు జ్యోతి, మీరలు కూచిపూడి నృత్యప్రదర్శనాలతో సభ్యులను రంజింపజేశారు. —ఎక్. వెంకటరాజు.

చందలూరు అగ్నిప్రమాదం

దర్శి తాలూకా చందలూరు హరిజనవాడలో 38 గుడిసెలు అగ్నిప్రమాదానికి గురియై, 38 ఇండ్లు కాలిపోయి, పందమంది నిరుపేదలు నిరాశ్రయులైనారు. వస్త్రం 15 వేలుంటుంది. తాలూకా స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ బొటుకు వెంకటేశ్వర్లు విచారణలు సేకరించి అగ్నిప్రమాద బాధితులకు భోజనాది సౌకర్యాలు కలిగించారు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ సింగంశెట్టి అంకయ్య, డా. యం. వి. సూర్యనారాయణ, హెడ్మాస్టరు శ్రీ యం. వెంకటేశ్వర్లు, యువజన మండలి అధ్యక్షుడు శ్రీ శెట్టిపేని వెంకటేశ్వర్లుగారలు మంటల ఆర్పుటలో, సహాయ కృషిలో ఎంతో తోడ్పడినారు. సమితి అధ్యక్షుడు శ్రీ మహేంద్ర పెల్లూరుజిల్లా కలెక్టరుకు బాధితులకు ప్రభుత్వ సహాయాన్ని కోరుతూ వినతిని పంపించారు. —ఓ. వి.

కురిచేడు ఆరోగ్యకేంద్రం: ఆర్. యల్. రెడ్డి విరాళం

దర్శి సమితి వారి కురిచేడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి పార్లమెంటు సభ్యులు శ్రీ కేవాల లక్ష్మీనరసారెడ్డిగారు రు. 1116 లు విరాళమిచ్చారు. వెనుకబడిన యీ ప్రాంతానికి సహాయపడినందుకు శ్రీ రెడ్డిగారికి మూకృతజ్ఞత.

—మహేంద

ఉదయగిరి ఉపాధ్యాయులు

కొలూరు ప్రాథమికోపాధ్యాయ మహాసభ శ్రీ విజయరామరాజుగారి అధ్యక్షతన యిటీవల జరిగింది. కావలి కళాశాల గణిత శాస్త్రాధ్యాపకులు శ్రీ ఎం. కె. మూర్తిగారు ప్రసంగించారు. సమితి అధ్యక్షుడు శ్రీ టి. వి. చలమారెడ్డి, వి. డి. ఓ. పి. వి. సుబ్బయ్యనాయుడుగారలు ఉపాధ్యాయులపట్ల తమ సానుభూతిని తెలియజేశారు. అనంతరం సాయంకాలం జరిగిన సభలో పై పెద్దలే గాక, శ్రీ భాదహుల్లాగారుకూడా ఉపన్యసించిరి. కొలూరు కళాశాల ఉపాధ్యాయులు శ్రీ ఆర్. రామయ్య ఉపాధ్యక్షులు సంఘ కళాకారులను ఆవిష్కరించారు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ ఎం. వి. సుబ్బారావు ప్రతినిధులకు స్వాగతమిచ్చిరి. జిల్లా ఉపాధ్యాయసంఘ కార్యదర్శి శ్రీ కె. రామమని అధ్యక్షతవహించిరి. జిల్లా కార్యదర్శి శ్రీ కేశారి తిరిపాలు సంఘ కార్యకలాపాలను పరిశీలించిరి. కొలూరు కార్యదర్శి శ్రీ యస్. అబ్దుల్ ఖాదర్ వినతిని సమర్పించారు. కొలూరు అధ్యక్షుడు శ్రీ వి. వి. జ్ఞానసుందరం తన అనుభవాలు వివరించారు. వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి.

పరా:— కీర్తిశేషులు మామూళ్.

—ఓ. వి.



చిరంజీవి గ్రిద్దలూరు మల్లిఖార్జునరావు—సౌభాగ్యవతి ఉషారాణి
(వీరి వివాహం 7 తేది నెల్లూరు పురమందిరమున జరిగింది)

సూళ్లూరుపేటలో సైన్యం పయింట 20 వేలచోరీ: పోలీసులో రేడియో ఆర్టిస్టుశవం లభ్యం

17 తేది రాత్రి సూళ్లూరుపేటలో శ్రీ కాళంగి గోపాలశెట్టి యింట్లో సుమారు 20 వేల రూపాయలవిలువచేయు బంగారునగలు, వెండిపాత్రలు, రొక్కం చోరీపోయింది.

ఈ సందర్భంలో 19 తేది మద్రాసు నుండి పోలీసుకుక్క 'స్నిఫ్' తీసుకురాబడి, చోరు కనిపెట్టుటకు వుపయోగ పెట్టబడినట్లు తెలుస్తున్నది. పోలీసుకుక్కరాక సూళ్లూరుపేటలో పెద్ద పంచలకాన్ని కల్గించి, కేలాదివజాన్ని ఆకర్షించింది.

ఈ కేసును, స్థానిక పోలీసు అధికారుల సాయంతో, నూడూరు డిప్టీపోలీసు సూపరింటెండెంటు శ్రీ పి. సుందరరామరెడ్డిదర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

రైల్వేస్టేషన్‌లో రేడియో ఆర్టిస్టుశవం

13 తేది సూళ్లూరుపేట రైల్వేస్టేషనులోని ఒక గదిలో ఆలిండియా రేడియో హైదరాబాద్ స్టేషనుకు చెందిన ఆర్టిస్టు ఎక్. ఎస్. సి. తిరుమలాచారిగారి శవం పడిఉండగా కనుగొన బడింది.

తిరుమలాచారి 12 తేది ఉదయం తన ఉంపుడుత్తెనుచూచుటకు సూళ్లూరుపేటకువచ్చాడని; ఆమెతో సూళ్లూరుపేటలోనే మరొకరితో సంబంధమున్నదని; బహుశా తిరుమలాచారి హత్య గావింపబడి వుంటాడని అనుమానింపబడుతున్నది.

ఇరవైవేల చోరీ, తిరుమలాచారి హత్య సూళ్లూరుపేటలో భయాందోళనలు కల్గించాయి. రెండవసంగతికి సంబంధించి ఇప్పటికి అరెస్టులేమీలేవు.

—మూ. గూ. వి.

కొండముడుసుపాళెం విద్యుత్ప్రసారం

కందుకూరు సమీపగ్రామమైన కొండముడుసుపాళెంలో విద్యుత్ప్రసారానికి జిల్లా నాయకులు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు 15 తేది ప్రారంభోత్సవం జరిపారు. జిల్లాపరిషత్తు సభ్యులు శ్రీ బత్తెల వీరవరసింహులునాయుడుగారు అధ్యక్షతవహించారు. గ్రామాన్ని కాంతివంతంగావించిన విద్యుల్లతాధికారులకు, శ్రీ సుబ్బారెడ్డిప్రభృతులకు శ్రీ గాది రాజా సింహాద్రిరావు బి. ఏ. ధన్యవాదములు చెప్పారు.

ప్రసాదోత్సవం 13 తేది అయితే సిం

—కొరవ 11-వ పేజీలో

సమితులు - సమాజసేవ

బొల్లిరెడ్డిపాళెం స్థాయి సంఘాలు ప్రథమ సమావేశంలోనే ప్రతిపక్షీయుల వాకౌట్

బొల్లిరెడ్డిపాళెం పంచాయతీసమితి ప్రథమ సమావేశం 20 తేది శ్రీ కల్లకూరెడ్డి చంద్రశేఖర రెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. స్థాయి సంఘాల ఎన్నిక వుద్దేశించబడిన యీ సమావేశానికి 48 మందికిగా 41 మంది సభ్యులు హాజరైనారు.

సమితి ఎన్నికలో కలుషులంగావుండి, 3 తేది సమావేశంలో ప్రమాణస్వీకారం చేయని వల్లిపేరు, పెద్దకూరు అధ్యక్షులు యీ సమావేశానికి హాజరై, ప్రమాణాన్ని స్వీకరించి, శ్రీ చంద్రశేఖరరెడ్డివైపు మొగ్గారు.

3 తేది గైర్‌హాజరైన ప్రతికక్షసభ్యులు 9 మందిలూడా ప్రమాణస్వీకారంచేసి, ప్రథమస్థాయీ సంఘసభ్యులపేర్ల ప్రతివాదం రివటకే, అందులో తమకు స్థానంలేదని అభ్యంతరపెట్టి, సభనుండి నిష్క్రమించారు. స్థాయి సంఘాలలో ప్రాతినిధ్యం కావాలనుకున్న

—కొరవ 12-వ పేజీలో.

బలకరమైన ఆహారం!

* * * * * *

అఫ్ఘికాడ్సు - అత్తిపండ్లు - చెర్రిపూర్తిట్సు - పెద్దద్రాక్ష - బాదం - అక్రోట్ -

స్పెషల్ బ్రెడ్ - ద్రాక్షబన్ - బ్లమ్‌కేక్ - బటర్‌బిస్కట్సు - క్రీమ్‌రోల్సు -

పూర్ణా బిస్కట్ ఫ్యాక్టరీ

సుబేదారుపేట ★ నెల్లూరు

(Tel : 294)

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

నెల్లూరులో కాంగ్రెస్ అధ్యక్షుని కార్యక్రమం

అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి జూన్ 14 తేదీ ఉదయం ఒంగోలునుండి కావలిమీదుగా మధ్యాహ్నం భోజనానికి నెల్లూరు చేరెదరు. ఆరోజు మధ్యాహ్నం 3 గంటలకు కాంగ్రెస్ వర్కర్ల సభ; సా. 6 గంటలకు కాలేజిమైదానంలో బహిరంగసభ వుంటవి.

డాక్టరు గోపాలరెడ్డి

ప్రస్తుతం జిల్లాలో పర్యటిస్తున్న కేంద్ర గృహనిర్మాణ సరఫరా శాఖామాత్యులు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు 29 తేదీ రాత్రి 7-44 కు డీలక్సు ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి ఢిల్లీ పోయెదరు.

కనుపూరుకాల్వ పని ప్రారంభమవుతున్నది

కనుపూరుకాల్వ త్రవ్వకానికి, హెడ్ స్లూయిస్ నిర్మాణానికి, మరొక రోడ్డుబ్రిడ్జికి యీవారంలో టెండర్లు పిలువబడినవి.

కాలువ త్రవ్వకం 1 వ మైలునుండి 2 వ మైలువరకు, 3 వ మైలునుండి 10 వ మైలు వరకు జరుగుతుంది. 2-3 మైళ్ళమధ్య మైళ్లు వుండి లెవల్సు తీయనందున ఆ ఒక్క మైలుకు మాత్రం టెండర్లు పిలువబడలేదు.

ప్రస్తుతం కాల్వ త్రవ్వకానికి 15 లక్షలు, హెడ్ స్లూయిస్ నిర్మాణానికి 1 లక్ష, రోడ్డు బ్రిడ్జికి 50 వేలు ఎస్టిమేటు మొత్తం. అంటే మూడింటికీ కలసి దాదాపు 17 లక్షల రూపాయలన్నమాట. ఈ కాల్వకు తృతీయ ప్రణాళిక తొలి సంవత్సరంలో (అంటే 1961-62లో) 5 లక్షల 25 వేల కేటాయింపుమాత్రం వున్నది. రెండవ ప్రణాళిక చివరి సంవత్సరంలో కేటాయించబడిన 6 లక్షలలో గృహవసతి, తరితర వ్యయంపోను కొంత మిగిలివుంటుంది. ఇది, యీ సంవత్సరం కేటాయింపు 5 లక్షలు కలుపుకున్నా, యిప్పుడు పిలువబడిన ఎస్టిమేట్లమొత్తం రెండింతలుంటుంది. అందువల్ల యీ కాల్వపని అనుకున్నదానికంటె త్వరగానే జరుగవచ్చునని వూహించవచ్చు.

కావలి ఎన్నిక రద్దు: రాజీనామాలు?

కోర్టు స్టే రద్దయి, కలెక్టరుచే తేదీ నిర్ణయించబడిన కావలి పంచాయతీసమితిఅధ్యక్ష ఎన్నికను నిలుపుదలచేసిన ప్రభుత్వ చర్యకు నిరసనగా జిల్లాకాంగ్రెసు, కాంగ్రెస్ఎగ్జిక్యూటివ్ సభ్యులు రాజీనామాలిచ్చి, ఆ రాజీనామా పత్రాలను ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూకు పంపేఆలోచనచేస్తున్నట్లున్నది. దీనికిముందు యింకా తీవ్రమైన చర్యకు గడంగాలనే ఆలోచన కలిగినట్లు, శాసన సభ్యత్వాలకుగూడా రాజీనామాలిప్పించే సంకల్పం ఏర్పడినట్లు, తర్వాత అది విరమించబడి కాంగ్రెస్ సంస్థలోని కార్యకర్తల రాజీనామాలద్వారా తమ అసమ్మతిని తెలియజేయుటకు నిర్ణయించబడినట్లు తెలుస్తున్నది. ఇది కార్యరూపంపొందుతుందో లేదో చెప్పలేము.

కాని, ప్రభుత్వం ఏ వుద్దేశ్యంతో ఎన్నికను నిలుపుచేసినా, అయితే వ్యతిరేకవర్గంవారైన కాంగ్రెసువారికి, ప్రభుత్వం యీ అక్రమ చర్యకు ఒడిగట్టిందనే అపోహకు అవకాశం కల్గిస్తున్నది. ప్రభుత్వం యిప్పుడు పరిశీలించే విషయాలను హైకోర్టు ఎటూ పరిశీలించి, తీర్పు నిస్తుంది కాబట్టి, యీలోగా ప్రభుత్వం ఈ ఎన్నికను అనుమతించి, అపవాదును పోగొట్టుకోవడం అభిలషణీయం. ప్రభుత్వాలుగాని, మంత్రులుగాని ఆమాత్రం విశాలంగా వ్యవహరించలేకపోతే, వారిపట్ల ప్రజలకు గౌరవం సడలుతుందనేది గమనించవలెను.

కావలి మునిసిపాలిటీ

కావలిని జూన్ 1 తేదీనుండి మునిసిపాలిటీ చేస్తూ, ప్రభుత్వం ప్రకటనచేసింది. ఈ మునిసిపాలిటీలో కావలి పట్టణంగాక సర్వాయపాలెం, ఆముదాలదిన్నె పంచాయతీల గ్రామాలు చేరివుంటవి.

కాని పై రెండు పంచాయతీల అధ్యక్షులు కావలిని మునిసిపాలిటీగా మారుస్తూ ప్రభుత్వంచేసిన వుత్తర్వును నిలుపుదలచేస్తూ వుత్తరువివ్వవలసిందిగా హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలుచేసి, తాత్కాలిక వుత్తరువు పొందారు. కావలికి దగ్గరవున్న గ్రామాలనువదలి దూరమునవున్న తమగ్రామాలను కలిపారని; పంచాయతీ సమితిలో తమ బలాన్ని పెంచుకొనుటకు ప్రభుత్వం యీపని చేసిందని; తమ గ్రామాలను కావలిలో కలిపేముందు తమతో సంప్రతించలేదని వగైరా ఆక్షేపణలను రిట్ పిటిషన్‌లో తెలియజేశారు.

హైకోర్టు వుత్తరువు వల్ల జూన్ 1 తేదీ కావలి మునిసిపాలిటీగావడం నిలిచిపోయింది.

భూమి తనఖాబ్యాంకు వ్యవహారం

ఈ వ్యవహారం ముదిరి, రభసపట్టుతున్నది.

24 తేదీ మధ్యాహ్నం ఉపాధ్యక్షుడు శ్రీ వల్లభరెడ్డి సుబ్బరామరెడ్డి, మరినలుగురు డైరెక్టర్లను వెంటబెట్టుకొని ల్యాండ్ మార్టిగేజి బ్యాంకుమీద దండెత్తి, మీటింగు జరుపుకొనుటకు సెక్రెటరీని మినిట్సుపుస్తకం అడిగారని, అధ్యక్షుని అనుమతిలేకుండ తాను యిచ్చుటకు వీలులేదని వారు చెప్పారని, అధ్యక్షుడు శ్రీ వంగల్లు కోదండరామరెడ్డిగూడా నిరాకరించాడని, అంతటవారు అయిదుగురు అచ్చటే సమావేశం జరుపుకొని కాగితంపై (క్రొత్త మినిట్సుపుస్తకమని ఒకరంటారు – కాదు కాగితమని మరొకరంటారు. అది ఏదా అనే వివాదం మనకుఅనవసరం) రెండుతీర్మానాలు వ్రాసుకొని వెళ్లిపోయారని తెలుస్తున్నది.

ఈ అయిదుగురు సభ్యులు యీ నెల 20 తేదిలోగా బోర్డు సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ప్రెసిడెంటును కోరారని, కాని వారు ఏర్పాటుచేయలేదని, అందుమీదట ఉపాధ్యక్షుడే 24 తేదీ ఏర్పాటు చేశాడని అంటున్నారు. కాని ఉపాధ్యక్షుడు పిలిచినాడని చెప్పబడే యీ మీటింగు నోటీసులు వారి వ్యతిరేకవర్గంవారైన నలుగురు సభ్యులలో ఒక్కరికీ చేరలేదు. మెజారిటీ సభ్యులు కోరినప్పుడు శ్రీ కోదండరామరెడ్డి సమావేశాన్ని ఏర్పాటు చేయకుండడం ఎంత అసమంజసమో; చట్టబద్ధంగా కాక [illegible] బదులు సమావేశంలో శ్రీ వల్లభరెడ్డి సుబ్బరామరెడ్డి బాధ్యతారహితంగా ప్రవర్తించడం అంత ఆక్షేపణీయమని మా అభిప్రాయం.

24 తేదీ వల్లభరెడ్డివర్గంవారు వ్రాసుకున్న వాటిలో రాష్ట్ర భూమితనఖా బ్యాంకుకు శ్రీ కోదండరామరెడ్డి ప్రాతినిధ్యాన్ని వుపసంహరిస్తూ, వారిస్థానంలో శ్రీ వల్లభరెడ్డి సుబ్బరామరెడ్డిని ఎన్నుకుంటూ, రిక్విజిషన్ నోటీసుకు అధ్యక్షుడిచ్చిన జవాబును నిరసిస్తూ తీర్మానాలున్నవని; ఈ తీర్మానాలను లెటర్ ద్వారా రాష్ట్ర భూమితనఖా బ్యాంకుకు, రిజిస్ట్రారుకు తెలియజేయడం జరిగిందని అంటున్నారు. ఇది ఎంతవరకు చెల్లుబడి అవుతుందో రిజిస్ట్రారు నిర్ణయించవలసి వుంటుంది. వల్లభరెడ్డివర్గం భూమి తనఖాబ్యాంకుకు సంబంధించి [illegible] విప్లవ ప్రభుత్వాన్ని నెలకొల్ప [illegible]న్నట్లున్నది.

ప్రస్తుత డైరెక్టర్ల బోర్డు కాలపరిమితి జులై 9 తేదీతో తీరిపోతుంది. అంటే జూన్ ఆఖరులోగా క్రొత్తబోర్డుఎన్నిక జరుగవలసి వుంటుంది. జనరల్ బాడీ సమావేశానికి యిరువర్గాలవారు నోటీసులు యిచ్చివున్నారట. కోదండరామరెడ్డి వర్గానికి చెందిన 20 మంది యిచ్చిన రిక్విజిషన్లో వల్లభరెడ్డి వగైరా అయిదుమంది డైరెక్టర్లను తొలగించవలసిందని క్రొత్తబోర్డును ఎన్నుకోవలసిందని; వల్లభరెడ్డి వర్గం వారు 16మంది యిచ్చిన రిక్విజిషన్లో రాష్ట్ర భూమితనఖా బ్యాంకుకు కోదండరామరెడ్డి ప్రాతినిధ్యాన్ని వుపసంహరించవలసిందని, క్రొత్త ఎన్నికలు జరుపవలసిందని కోరబడినట్లు తెలుస్తున్నది. బోర్డు, జనరల్ బాడీని పిలవడంలేదు కాబట్టి, రిక్విజిషన్ యిచ్చి నెలకావస్తున్నది కాబట్టి, జనరల్ బాడీని పిల్చే అధికారం యిక సహకార సంఘాల రిజిస్ట్రారుకు సంక్రమిస్తుంది. వారు ఎప్పుడు నిర్ణయిస్తారో చూడవలసివున్నది.

తేదీ నిర్ణయం గాకపోయినా, యిరువర్గాలవారు మందిమార్బలంతో గ్రామాలపైబడి సభ్యుల ప్రాణాలు వధిస్తున్నారు. నెల్లూరు బ్యాంకు-నెల్లూరు, కోవూరు తాలూకాలకు సంబంధించినది. ఈ బ్యాంకులో 1067 మంది సభ్యులున్నారు. కాని యిందులో చనిపోయినవారిని తీసివేస్తే సుమారు 950 మంది సభ్యులు తేలవచ్చునంటున్నారు. ఇందులో నెల్లూరు తాలూకాలో సుమారు 600, కోవూరు తాలూకాలో సుమారు 350 మంది వున్నారట. ఒక్క నెల్లూరు టవునులో మాత్రమే దాదాపు నూరుమంది వున్నట్లున్నది. జనరల్ బాడీలో బలాబలాలవిషయం ఇప్పుడే చెప్పలేము. ఇరువర్గాలు తమదే మెజారిటీ అంటున్నారు.

* * *

బ్యాంకు వ్యవహారాలకు సంబంధించి మేముగూడా నిష్పాక్షికంగా లేమని కొందరు మిత్రులు ఫిర్యాదు. నేటివాతావరణంలో నిష్పాక్షికత నిర్వచనమే వేరుగా వున్నట్లున్నది. వర్గము తాలూకు ద్వేషాలకు హృదయాలను అర్పించినవారికి తాము అనుకున్నదితప్ప తక్కినదంతా పాక్షికంగానే వున్నట్లు తోస్తుంది. మాకు సంబంధించినంతవరకు వ్యక్తులతో వర్గాలతో నిమిత్తంలేదు. కాంగ్రెసువాదులు యీ విధంగా వీధినబడి పోట్లాడుకోగూడదని, అభిప్రాయభేదాలుంటే సర్దుబాటు చేసుకోవాలని; బ్యాంకులవంటి పబ్లిక్ సంస్థలపాలన నిర్దుష్టంగా, నిజాయితీగా వుండాలనిమాత్రమే మా అభిప్రాయం. ఆదృష్టితోనే మావిమర్శలు వుంటాయి. దానిని అపార్థం చేసుకోవద్దని, దురుద్దేశ్యాలు అంటగట్టవద్దని మనవి.

పోలీస్ టాటూ ప్రదర్శనం

పోలీస్ ఉద్యోగుల సంక్షేమనిధి సహాయార్థం పోలీస్ టాటూ ప్రదర్శనాలు 18, 19 తేదులలో నెల్లూరు పోలీస్ శిక్షణ

—కొరవ 7-వ పేజీలో

విశ్వకవి శతవార్షిక జయంత్యుత్సవం

29 తేది నెల్లూరులో

నెల్లూరు వర్ధమాన సమాజము, భారత-జర్మనీ మిత్రమండలి ఆధ్వర్యాన, 29-5-61 తేది సా. 5 గం. లకు నెల్లూరు పురమందిరంలో విశ్వకవి రవీంద్రనాథ టాగూరు శతజయంత్యుత్సవం జరుగుతుంది.

మద్రాసులోని జర్మనీఫెడరల్ రిపబ్లిక్ దౌత్య ప్రతినిధి శ్రీ జి. ఫిషర్ అధ్యక్షత వహింతురు. కేంద్ర గృహనిర్మాణ సరఫరా శాఖామాత్యులు, గురుదేవుని శిష్యులు డాక్టరు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రారంభోత్సవం గావింతురు. ఆంధ్ర లలితకళా అకాడమీ సభ్యులు శ్రీ సంజీవదేవ ఉపన్యసింతురు. శ్రీ గోపాలరెడ్డిగారిచే అనువాదితమైన టాగూరు నాటిక 'విసర్జన' నెల్లూరు రినైసాన్స్ ఆర్టిస్ట్సు వారిచే ప్రదర్శింపబడును.

ఈ ఉత్సవంలో అందరూ పాల్గొనవలసిందిగా నిర్వాహకుల అహ్వానం.

27-5-61 తేది

సప్తమ వార్షికోత్సవ సంతోష సమయంలో

★ శ్రీ రమణా విలాస్ ★

ఉత్తమ తరగతి కాఫీ-భోజన హోటల్

ట్రంకురోడ్డు—నెల్లూరు.

వారు తమ భోక్తలకు - అభిమాన మిత్రబృందానికి అభివందనములు తెలుపుచున్నారు

చేజర్ల చెంచురెడ్డి **** గుండాల రమణారెడ్డి

నెల్లూరుముచ్చట్లు

(6-వ పేజీ కొరవ)

సైదాపురంలో శోభాయమానంగా, బ్రహ్మాండంగా జరిగాయి. వరంగల్, మెదక్ దళంవారి లార్మిస్టార్, సిరమిక్, వికసిత పద్మము, ఫౌంటెన్ల దృశ్యాలు; హైదరాబాదు స్పెషల్ పోలీస్‌వారి మోటార్ సైకిల్ ఫీట్సు; పోలీస్ అశ్వారోహకుల టెంట్ పెగ్గింగ్, కంజీర ప్రదర్శనాల ప్రేక్షకులను మంత్రముగ్ధుల గావించినవి. స్టేట్ పోలీస్ బ్యాండు వాయిద్యం కర్ణపేయంగా, హృదయరంజకంగా వుండినది. ఈ సందర్భంలో జరిగిన విద్యుద్దీపాలంకరణ, యితర ఏర్పాట్లు ప్రశంసనీయాలు.

ఈ టాటూ ప్రదర్శనాలకు కలెక్టరు ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు సద్యః అధ్యక్షత వహించారు. పోలీస్ ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ ఏ. కె. కె. నంబియారు, వేలాది ప్రేక్షకులు అపూర్వమైన యీ ప్రదర్శనాలను తిలకించి ఆనందించారు.

ఈ ప్రదర్శనాలద్వారా నెల్లూరులో 27 వేల రూపాయలు చేకూరినవట.

తిక్కవరప్పాడు మరణం

తొమ్మిదడాల చేలకుల వ్యవహారంలో తన కుమారుడు, తన అన్న కుమారుడు చంద్రయ్య వివాదపడుతుండగా, తనకొడుకును మందలించిన బోయపాటి సుబ్బరామయ్యను, బోయపాటి చంద్రయ్య కర్రతో తీవ్రంగా కొట్టారని, ఆ గాయాలతో సదరు సుబ్బరామయ్య నెల్లూరు పెద్దాస్పత్రిలో ఆనాటి రాత్రే మరణించాడని తెలుస్తున్నది.

ఈ దుస్సంఘటన 22 తేది వుదయం నెల్లూరుతాలూకా తిక్కవరప్పాడులో జరిగింది.

గుడివాడవారి అరెస్టు

750 టింబర్ జింజర్ బటన్ సీసాలతో మద్రాసుకు ప్రయాణం సాగిస్తూ 16 తేది చెముడుగుంటవద్ద ప్రమాదానికి గురియైన గుడివాడ వ్యాన్ యజమాని వల్లపునేని రఘురామయ్య, వ్యాన్ డ్రైవరు పొట్లూరు సత్యనారాయణగారలు వెంకటాచలంపోలీస్‌చే 24 తేది అరెస్టుగావింపబడి రిమాండుకు పంపబడినారట.

గ్రామాధికార్ల సమ్మె

ఆత్మకూరుతాలూకా గ్రామోద్యోగులు 9 తేది నుండి 22 తేది వరకు పూర్తిగా సమ్మె చేశారు.

రావూరు జమాబంది నిరాటంకంగా జరిగిపోతున్నది.

సమ్మెలో పాల్గొన్న గ్రామోద్యోగులపై వుద్దేశించబడిన చర్యను రివిన్యూ అధికారులు విరమించుకున్నట్లు తెలుస్తున్నది.

అసంపూర్ణంగా ముగిసిన కొండపూరు జమాబంది జూన్ 1, 2, 3, తేదులలో కలెక్టరుచే జరుపబడుతుందట.

తాసిల్దార్ల బదలీలు

కోవూరుతాసిల్దారు శ్రీ నాగభూషణరావు గూడూరుకు; గూడూరు తాసిల్దారు శ్రీ ఏ. సుబ్రహ్మణ్యం కోవూరుకు—

శ్రీ వి. వెంకట్రామయ్యనాయుడు ఆత్మకూరుకు, ఆత్మకూరు తాసిల్దారు శ్రీ ఆర్. కృష్ణమూర్తి నెల్లూరుకు.

నెల్లూరు తాసిల్దారు శ్రీ టి. మునిరత్నం కావలికి, కావలి తాసిల్దారు శ్రీ డి. సుబ్బారాయుడు రివిన్యూబోర్డుకు బదలీ చేయబడినారు.

నెల్లూరు తాసిల్దారు శ్రీ మునిరత్నం వుద్యోగధర్మ నిర్వహణలోగాని, ప్రజలతో రాకింగా వ్యవహరించుటలోగాని రత్నం

శ్రీ గోపాలరెడ్డి పర్యటన వార్తలు

శ్రీ గోపాలరెడ్డిగారి నెల్లూరుజిల్లా పర్యటన వార్తలు స్థలాభావం వల్ల యీ వారం అన్నీ యివ్వలేకపోతున్నాము. పూర్తి వివరాలు మరువారం —సం. జ. రై.

వంటి యువ అధికారి. ఉద్యోగ బాధ్యతల కంటే వచ్చేపోయేవారి ఏర్పాట్లభారం అధికమైన నెల్లూరులో ఎవ్వరూ ఎక్కువకాలం వుండలేరు. శ్రీ మునిరత్నం ఎచ్చటున్నా రాణించగలడు, అభ్యున్నతి నందుకోగలడు.

జిల్లాజడ్జి బదలీ

న్యాయానికి, న్యాయస్థానానికి పవిత్రతను, ప్రతిష్ఠనుకూర్చి, అందరి గౌరవాభిమానాలకు పాత్రుడైన జిల్లాజడ్జి శ్రీ సి. మురహరిరావు గారు వరంగల్‌కు బదలీ చేయబడి, వారి స్థానంలో శ్రీ హమీయుద్దీన్ మహమ్మద్ గారు నియమింపబడినారు.

నెల్లూరు సినిమాలు

శేష్‌మహల్: ఋష్యశృంగ
రంగమహల్: భార్యాభర్తలు
మ్యాటినీ: Miracle
విశాయక: పెండ్లిపిలుపు
శ్రీ శ్రీహాలు: కల్పిబట్టినరైతు
విజయమహల్: సతీ సులోచన
వెంకటేశ్వర: కృష్ణప్రేమ
వాణీ: విజయకోటవీరుడు
మ్యాటినీ: శకీల (హింది)
విజయలక్ష్మీ: స్వయంప్రభ

భూమి తనఖాబ్యాంకు

శ్రీ కోదండరామరెడ్డి ప్రకటన

నెల్లూరు భూమితనఖా బ్యాంకు వ్యవహారాలకు సంబంధించి అధ్యక్షులు శ్రీ వంగల్లు కోదండరామరెడ్డి గారు యీ క్రింది విషయాలు తెలియజేస్తున్నారు—

1. ప్రెసిడెంటును రాష్ట్రబ్యాంకు డెలిగేటుగా విత్‌డ్రా జేయుటకు డైరెక్టర్లకు అధికారము లేదు.

2. మీటింగును పిలుచుటకు చట్టరీత్యా డైరెక్టర్లకు అధికారము లేదు. అధ్యక్షులే పిలువవలెను.

3. కొందరు జనరల్ బాడీని పిలిచి; డైరక్టర్లుగా వల్లపరెడ్డి సుబ్బరామరెడ్డి, బుర్లా రంగారెడ్డి, పన్నపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, పి. సుబ్రహ్మణ్యాచారి, ఎన్. సీతారామసింగు సభ్యత్వాలను విత్‌డ్రా చేయవలెనని, క్రొత్త డైరెక్టర్లకు మరి 3 ఏండ్లకు ఎన్నిక జరుపవలెనని, నాకు రిక్విజిషన్ యిచ్చివున్నారు.

4. తర్వాత 16 మంది సభ్యులు నన్ను డైరక్టరుగా విత్‌డ్రా చేయవలసినట్లును, మరు టరమ్‌కు డైరెక్టర్లను ఎన్నుకొనుటకును జనరల్ బాడీ మీటింగు జరుపమని నోటీసు యిచ్చివున్నారు.

వీటన్నిటిప్రకారం రిజిస్ట్రారువారు చట్టప్రకారం జనరల్ బాడీ మీటింగు నిర్ణయించవలసివున్నది.

5. పన్నపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు డైరక్టరు అన్హాతను పోగొట్టుకొనినట్లు నేను నోటీసు యిచ్చివున్నాను.

6. వీరి పక్షంగా శ్రీ నేలటూరు ఆదిశేషారెడ్డిగారు యిచ్చిన నోటీసుకు నేను జవాబు చెప్పటున్నాను.

ఎన్నికలప్రచార ప్రారంభం

(మొదటి పేజీ కొరవ)

అయిందన్నారు. (అంతట డా. గోపాలరెడ్డి గారు లేచి, తాను కోవూరును చూచి భయపడి పోలేదని, వెనుకబడిన తాలూకా అయిన ఉదయగిరికి సాయపడదామనే అభిప్రాయముతో వెళ్ళినానని వివరించారు.) డాక్టరు గోపాలరెడ్డిగారి పర్యటన కార్యక్రమం పూర్తి అయ్యేలోగానే, కోవూరు నియోజక వర్గానికి కాంగ్రెసుఅభ్యర్థి నిర్ణయం కావచ్చునని చెప్పారు. ఈ సారిగూడ యిక్కడ కమ్యూనిస్టును గెలిపిస్తే, యీ తాలూకాలో ఎక్కువ మంది దేశద్రోహులున్నారనుకోవలసి వస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో భేదాభిప్రాయాలు సహజమేనని, అవి చర్చలవరకే పరిమితంగా వుంటాయని, కాగా కాంగ్రెసు వాదులు తమలోతాము బలహీనపరచుకోము అని శ్రీ ఏ. సి. స్పష్టం చేశారు.

రేబాల దశరథరామరెడ్డి

శ్రీ రేబాల దశరథరామరెడ్డి మాట్లాడుతూ, తాను శాసనసభ్యుడుగా ప్రవేశించదంతోనే స్పర్థలు ఏర్పడినవని, అవి తనకు చికాకు కలిగించాయని చెప్తూ, పెద్దలు శ్రేయులు డా. గోపాలరెడ్డి, సుబ్బారెడ్డి, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వంటిపరెడ్డి వెనక వుండి, వారి ఆజ్ఞలను పాటించగలనని ప్రకటించారు. శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డితో తనకు చిరకాల స్నేహంకలదని, ఆ స్నేహాన్ని పోగొట్టుకోవాలని తాను కోరడంలేదని శ్రీ దశరథరామరెడ్డిగారన్నారు. జిల్లాకాంగ్రెసు పెద్దలు తనను కోవూరులో అభ్యర్థిగా నిలబడమని కోరితే వారి సలహాలను, ఆజ్ఞలను పాటించగలనన్నారు.

కోవూరుసభ అనంతరం నార్తు రాజుపాలెములో కాంగ్రెసు సేవకులసభ జరిగింది. ఏరియాకమిటీలో కాంగ్రెస్ వ్యతిరేకులకుస్థానమిచ్చినందువల్ల, ప్రతిగ్రామంలో కాంగ్రెసువాదులు దెబ్బతీయబడినారని, కాంగ్రెసు నాయకులు యీవిధమైన కాంగ్రెసువ్యతిరేక చర్యలకు గడంగడం వచ్చే ఎన్నికలలో కాంగ్రెసుకు తీరని నష్టదాయకమని కొందరు పిర్యాదుచేశారు. ఈ విమర్శ శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారి నుద్దేశించి చేయబడింది కాబట్టి వారు దానికి సమాధానమిచ్చినట్లు తెలుస్తున్నది.

ఆనాటి సాయంకాలం గోపాలరెడ్డిగారు కావలి - బిట్రగుంటసభలలో వుపన్యసించి రాత్రి నెల్లూరుచేరారు. —మా. వి.

హైదరాబాదు లేఖ

(ఆఖరు పేజీ కొరవ)

స్థలంలో అనుకున్న అరంతస్తుల మేడ నిర్మించవచ్చునని మరో ఆలోచన బయలుదేరింది. సచివాలయానికి నూతన భవనం నిర్మిస్తే, అద్దె కొంపల్లో, నగరం అంతటా చెదురుమదురుగావున్న శాఖాధిపతుల కార్యాలయాలను యిపుడున్న సచివాలయ భవనాలలోకి తరలించవచ్చుననీ, అవిధంగా ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకేచోటకు చేర్చటం అనేకవిధాల ప్రయోజనకరమని కొత్తవాదన, కాదు నిజానికి పాతవాదనే పునరుద్ధరించింది.

గూడూరు డి॥ ము॥ కోర్టులో

O. P. No. 8 of 1961.

In the matter of debts Bhimavaram Gangaiah Chetty of Sulluru Pet (deceased)

భీమవరం రుక్మిణమ్మ —పిటీషనరు.
భీమవరం సుశీలమ్మ —రెస్పాండెంటు.

యీ నెంబరు పిటీషనరు లేటు భీమవరం గంగయ్యశెట్టిగారికి ఓరియంటల్ యిన్‌స్యూరెన్సు కంపెనీవారు యివ్వవలసిన యిన్‌స్యూరెన్సు పాలసీల మొత్తం రాబట్టుకొనుటకు సక్సెషన్ సర్టిఫికెట్టు యిప్పించ వలసినదిగా పిటీషన్ దాఖలుచెయ్యగా రెస్పాండెంటు నోటీసు నిమిత్తమున్నూ, జనరల్ నోటీసు నిమిత్తమున్నూ 7-6-61 తేదికి వాయిదా వేయబడినది. గనుక సదరు తేది పగలు 10 గంటలకు పై కోర్టుకు హాజరై ఆక్షేపణలను తెలుపుకోవలయును.

—వై. రామారావు - పి॥ అడ్వకేటు.

పైన్ కాఫీ పర్సు

(మందాకిని శీతలపానీయములు)

ట్రంకురోడ్డు—నెల్లూరు

కాఫీపొడి - వక్కపొడి

విక్రేతలు

వ్యాపారస్థులకు మంచి కమీషన్ యివ్వబడును. ఏజంట్లు కావలెను.

శ్రీ వాణీ ట్యుటోరియల్ కాలేజి,

51, (మంటపాలు) ఆచారివీధి - నెల్లూరు. (స్థాపితం ; 1950)

మా కాలేజిలో ఒక్క ఏడాది శిక్షణతోనే యీ మార్చి మెట్రిక్ పరీక్షలో కుమారి విమల అను విద్యార్థిని ఫిజిక్స్ & కెమిస్ట్రీ అప్షన్సుతో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణురాలైనందులకు మా సంతోషమును, ఆశీర్వాదమును తెలుపుచున్నాము.

మెట్రిక్; S.S.L.C; 6. 7 ఫా॥ P.U.C; B. Sc. (Maths.)

సెప్టెంబరు - మార్చి పరీక్షలకు యిప్పటినుండే ఉత్తమ శిక్షణ.

బాలికలకు ప్రత్యేక తరగతులు - హాస్టలువసతి గలదు.

—D. SREENIVASA RAO, Director. —D. VENKAT RAO, M. A. Principal.



భూముల విక్రయం

* * * *

శ్రీ వేదగిరి లక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానమునకు (నరసింహులకొండ) హక్కు కలిగిన అవసరముగల నెల్లూరు తాలూకా కాకుపల్లి బిట్ I, కలివెలపాళెం గ్రామములోని సర్వే నెం 791 కు షుమారు ఎ 0-66 సెం., సర్వే నెం 793 కు షుమారు ఎ 0-49 సెం. వెరసి: షుమారు ఎ 1-15 సెం మాగాణి భూమిని విక్రయించుటకుగాను సదరు గ్రామపంచాయతీ బోర్డు ఆఫీసువద్ద 11-6-61 తేది సా॥ 4 గంటలకు బహిరంగ యేలము జరుపబడును. ఒక్కొక్క సర్వే నెంబరుకు రూ. 500/- లు ధరావతు చెల్లించి వేలములో పాల్గొనవలెను. వివరములు:- దేవస్థానంఆఫీసువద్ద తెలిసికొనవచ్చును.

— అన్నదేవుల వెంకటరామిరెడ్డి,
మేనేజింగుట్రస్టి.

మార్కాపురం డి॥ మం॥ కోర్టులో

Kanigiri D. M. C.

O. S. No. 6 of 59. E. P. No. 98 of 60.

విశ్వనాధుని వెంకటకొండయ్య - సాకిన్ - కనిగిరి ... —వాది.
గొర్ల శ్రీరాములు - సాకిన్ - కంభం ... —ప్రతివాది.

యీ నెంబరున వాది డిక్రీబాకీక్రింద ప్రతివాది తాలూకు స్థిరాస్తిని పై కోర్టువారియెదుట 12-6-61 తేది పగలు 10 గంటలకు బహిరంగముగా యేలము వేయబడును.

— షెడ్యూలు —

కర్నూలు డి॥ కంభం సబ్ డి॥ లో చేరిన కందులాపురం గ్రామములో యేలము కావలసిన ఆస్థి వివరము:-

సర్వే నెం 175/A కు ఎ 6-94 సెం శిస్తు రూ. 6-15-0 లు సర్కారు పుంజె పూర్తి యిందులోవుండే శ్రీ పట్టాభిరామ జిన్నింగ్ అండ్ ప్రెస్సింగు ఫ్యాక్టరీ దానికి సంబంధించిన యావత్తు కట్టడములు ఇందులోవుండే 12 అంకణముల మిద్దె అందుకు సంబంధించిన కొట్లు, యిందులోవుండే ఆయిల్ యింజన్, వడ్లమర, వాటికి సంబంధించిన యావత్తు సామానులు సదరు ఫ్యాక్టరీలోవుండే తలుపులు, ద్వారబంద్రాలు, గోడలు, గోడమందములు, రేకుల వరండాలు, అడుగుస్థలం, పైకప్పుసమేతం యిందులో 1/12 భాగం రావలసిన, ఆయిల్ యిస్పెల్లరులు, ఫిల్టరుప్రెస్ సామానుపు వగైరాలు పూర్తిన్నీ.

—సర్కారుపాట రూ. 10,000/- లు.

సరా:- యింకంతెన్ను దాఖలా పై పటమును ప్రతివాదిఅగు గొర్ల శ్రీరాములు గారు సాధు వెంకటసుబ్బారావుశెట్టికి 22-12-1953 తేదిన వ్రాయించియిచ్చిన పోలాగు స్థిరవులు ఖామన్నాము, దానికి సంబంధము సరవములేదు.

—పచ్చిపోల్చ సుబ్బరామయ్య,
వాది అడ్వొకేటు.

నర్సారావుపేట సబ్ కోర్టులో

S. C. 148 of 55 E. P. 242 of 59

శెలికల అప్పయ్య —వాది
మిన్నెకంటి రామనాధం —ప్రతివాది

యీ నెంబరులో క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థి 21-6-61 తేదిన వేలం జరుగునుగాన ప్రకటించడమైనది.

—: షెడ్యూలు :—

గుంటూరు డి॥ చిల్కలూరిపేట సబ్ డి॥ లో చేరిన రాజాపేటవారి గోపాళంవారిపాలెం గ్రామంలోని ప్రతివాది తా॥ వేలం కావలసిన స్థిరాస్థి వివరం.

(1) డి. నెం 119 కు రూ. 5-10-0 శిస్తుగల ఎ 6-20 సెం డి. నెం 121 కు రూ 1-4-0 శిస్తుగల ఎ 2-86 సెం రెండు నెంబర్లు యేకఖండముగాయున్నందున మింజుములె హద్దులు: [తూ] శ్రీరాం కోటయ్య [ద] మిన్నెకంటి కోటేశ్వరమ్మ [ప] యీ నెంబరులో శేలప్రోలు బ్రహ్మయ్య [ఉ] శేలప్రోలు బ్రహ్మయ్య. యీ హద్దులమధ్య ఎ 9-00 సమిష్టిన ¼ వంతు ఎ 2-25 సెం సర్కారుపాట రూ. 1500/- లు. (2) డి. నెం 355ఎ గుర్తు రూ. 1-15-0 లు శిస్తుగల ఎ 1-92 సెం మింజుములె హద్దులు:- [తూ] గోపాళం కాలయ్య, నూరయ్యలభూమి: [ద] గోపాళం గోపాలరావు [ప] సర్కారు డొంక [ఉ] గోపాళం వీరయ్య వగైరాలు యీ హద్దుల మధ్య ఎ 1-92 సెంలో ¼ వంతు షుమారు ఎ 0-50 సెం సర్కారుపాట రూ. 400/-
(3) డి. నెం 215బి గుర్తు రూ. 7-13-0 లు శిస్తుగల ఎ 6-27 సెంకు హద్దులు [తూ] వల్లకేని వెంకటసుబ్బయ్య [ద] మామిడి వీరయ్య [ప] కామినేని అమరయ్య వగైరాలు [ఉ] కోతికేని నాంచార్లు యీ హద్దుల మధ్య ఎ 6-27 సెంలో ¼ వంతు ఎ 1-57 సెం సర్కారుపాట రూ. 500/- లు

—తెలికేపల్లి వీరరాఘవయ్య,
వాది అడ్వొకేటు.

కావలి డి॥ ము॥ కోర్టులో

E. P. 580 of 60 S. C. 201 of 60

వాటూరు అంకమ్మ —వాది
ఆట పిచ్చిరెడ్డి —ప్రతివాది

యీ క్రింది షెడ్యూలు దాఖలా ప్రతివాది తాలూకు స్థిరాస్తి పై కోర్టులో 29-5-61 తేదీన వేలం జరుగబడును.

—: షెడ్యూలు :—

కొవూరు తా॥ గోగులపల్లె గ్రామంలో
(1) నెం 38 కు పట్టా మాగాణి సర్వే నెం 57ఎ కు ఎ 1-58 సెంలో ఎ 0-40 సెంకు హద్దులు:- [తూ] ఆట పోలిరెడ్డి, ఆ. రామయ్యగారల చేను [ద] కాళహస్త్రి పుల్లయ్య చేను [ప] కాళహస్త్రి పుల్లయ్య చేను [ఉ] పానుదల కాల్వ. ఈ హద్దులలోని సదరు ఎ 0-41 సెం సర్కారుపాట రూ. 1200/- లు.

(2) నెం 38 కు పట్టా మాగాణి సర్వే
నెం 41 కు ఎ 3-23 సెం
డిటో డిటో నెం 42-బి కు ఎ 2-34 సెం
మొత్తం ఎ 5-57 లో
ఎ 0-38 సెంకు హద్దులు:- [తూ] దాసరి కామమ్మ చేను [ద] కాళహస్త్రి వెంకమ్మ చేను [ప] అచ్చిరాజుచేను [ఉ] ఆట పిచ్చిరెడ్డి, కాళహస్త్రి చిన్నయ్యగార్ల చేను యీ హద్దులలోని సదరు ఎ 0-38 సెం సర్కారుపాట 1000/-. (3) నెం 13 కు పట్టా మాగాణి సర్వే నెం 56 4 కు ఎ 0-15 సెం సర్కారుపాట రూ. 500/- లు.

—శింగంపల్లి రామమూర్తి,
వాది అడ్వకేటు.

రైతు లోకం

(4-వ పేజీ కొరవ)

పొయ్యేదాకా సంతానోత్పత్తి కార్యాలకి పూనుకోవు. గాలివాటు ఎటువుంటే అటు ఎగిరిపోతూవుంటాయి. అయితే గాలికి ఎదురుగాకూడా పోగలవు. అన్నికలిసి తమ శక్తితో గాలివాటికి ఎదుర్కొంటూ పోతాయి. ఒక్కొక్క దండు ప్రమాణం ఒక్కొక్క విధంగా వుంటుంది. మరీ చిన్న దండుఅయితే ఒకటి రెండుమైళ్ళ పొడవు మాత్రమే వుంటుంది. మన భారతదేశంలో 20 మొదలు 30 చ. మైళ్ళ విస్తీర్ణంమేరకు ఒక్కొక్క దండు వ్యాపించిపోతూవుంటుంది. దాని మందముకూడా ఎన్నోఅడుగులుగా వుంటుంది. ఒక ఘనపుటడుగులో పదిహేనులు వుండవచ్చు. దండు నేలపైకిదిగినప్పుడు ఒక చ. మైలు గజానికి 70 మిడతలు వుంటాయి. ఒక చ. మైలు దండులో 21 కోట్ల మిడతలు వుంటాయి. వాటిబరువు రమారమి 400 టన్నులు! ఈ దండ్లు ఎల్లప్పుడూ రావు. వాటి తరుణంలోనే వస్తాయి వచ్చేదండు ఏదిశగా పోతుందో ముందుగా చెప్పవచ్చు. కాని దానిలోనుంచి చీలిన దండ్లు ఎటుపోతాయో చెప్పలేము. కనుకనే వాటికి ప్రతీకారచర్యలు తీసుకోవడం మరొక సమస్యగావుంది.

ప్రకృతిలో వీటి శత్రువులు

మరి యీ ఎడారిమిడతలకు ప్రకృతిలో శత్రువులు లేవా? లేకేమి. వాటిశత్రువులు వాటికివున్నాయి. "షార్క్ ఫేగ్యాలిడస్సు" అనబడే కీటకములు మిడతలగుడ్లను ధ్వంసం చేస్తాయి. పిల్లమిడతలు, పెద్దవి కొన్నివిధములైన అదృశ్య వినజీవులబారికి గురియై చస్తూవుంటాయి. కాని అలా జరగడం చాలా అరుదు. కాకులు, గోరువంకలూ, గద్దలు, కొంగలు మిడతలకు శత్రువులే అయినా, వాటి జనాభానుమాత్రం తగ్గించలేకపోతున్నవి. అయితే ఆ పక్షులన్నీ మిడతలజాడలను మనకు తెలియజేస్తాయి.

నివారక చర్యలు

మిడతలదండు బెడదను నివారించడానికి వాటిని దశలవారీగా — అంటే గుడ్లుగా వున్నప్పుడు, పిల్లలుగా వున్నప్పుడు, పెద్దవైనప్పుడు తగు ప్రతీకారములతో నాశనం చెయ్యాలి. గుడ్లుపెట్టే ప్రదేశాలను కనుగొని వాటిని నాశనంచేస్తే యెంతోమేలు కల్గుతుంది. గుడ్లన్నిటినీ ఒకగొయ్యిలోకిపూడ్చి మట్టికప్పాలి. పిల్లమిడతలను యంత్ర సాధనములతో, రసాయనములతో సంహరించవచ్చు. నేలపై పాకిపోతున్నవాటిని కందకాలలోకి పూడ్చి మట్టికప్పెసెయ్యాలి. అవిపొయ్యేదారికి అడ్డంగా ఇనుపరేకులు పెడితే అవి వాటిమీదుగా దూకిపోలేవు. అక్కడినుంచి వాటిని గుంటలలోకిపూడ్చి పాతిపెయ్యాలి.

రసాయన పద్ధతులు

మిడతలదండు ఎగురుతూవచ్చినపుడు డప్పులు, డబ్బారేకులుకొట్టి చప్పుడుచేసి ఆ తావున వాలకుండా బెదరగొట్టుతూవుంటారు. దీనివల్ల పెద్దప్రయోజనంలేదు. అక్కడకాకపోతే మరోతావున వాలుతాయి. కాబట్టి రసాయనములువాడి చంపడమే ఉత్తమపద్ధతి. ఈరసాయనములు రెండురకాలుగా వున్నాయి. 1. విషాహారములు 2. సంహారక ద్రవ్యములు. వరిలేక గోధుమ పిట్టులో, పశ్చిమధాన్యాల పొట్టులో బి. హెచ్. సి. లేదా ప్యారిస్ గ్రీన్ లేక సోడియం ఫ్లోసిలికేట్ 5 శాతం కలిపిపెడితే మిడతలు ఆ పదార్థంతిని చచ్చిపోతాయి. పట్టిగా బి. హెచ్. సి. పొడి చల్లిగా కొంతవరకుమేలే. డి.డి.టి, ఆల్డ్రిన్, డెల్, హెప్టక్లోర్, ఆల్డ్రిన్ మాలాథియాన్, ఫోలిడాల్, డి. ఎన్. సి. వంటి సంహారక ద్రవ్యములను పొడిగా చల్లవచ్చు, పిచికారీ చేయవచ్చు. మిడతలను చంపడానికి డి.డి.టి ఉపయోగకరమేగాని దానివల్ల ఖర్చుఎక్కువ. 5 శాతం లేక 10 శాతం బి. హెచ్. సి. ని ఎకరానికి 25 పౌనులు వాడితే 12 గంటలలోపలే పిల్లమిడతలను నిశ్శేషంగా నిర్మూలించవచ్చునని ఒక ప్రయోగంవల్ల తెలిసింది. అయితే సంహారకద్రవ్యాలను వాడడంలో కిటుకులు తెలుసుకోవాలి. పిల్లమిడతలు పొయ్యేదారిలో పొలాలుగా అచ్చటచ్చట కొంత వెడల్పున ఆ ద్రవ్యములను చల్లితే అవి వాటి విషానికి చచ్చిపోతాయి. గుడ్లువుండే ప్రదేశాలలో ఆల్డ్రిన్ చల్లితే వాటినుంచి వెలువడ్డ పిల్లలు తక్షణమే చస్తాయి. పైగా అలా చల్లిన ఆల్డ్రిన్ రెండువారాలవరకు క్రిమిసంహారిగా పనిచేయగలదు.

మిడతలదండు రాత్రిపూట ఒకచోట విడిదిచేసినప్పుడు చల్లనివేళ అవి మత్తుగా పడి వుంటాయి. అప్పుడు వాటిని సులభంగా కొట్టి చంపి గోతులలోకి పూడ్చి వేయవచ్చు. పొదలపై దుబ్బులపై వాలివుంటే దివిటీలను విసరితే అవి కాలి చచ్చిపోతాయి.

ఎగిరిపోతూవున్న మిడతలదండు పంటచేనిపై దిగేట్టువుంటే తెల్లనివస్త్రములు వూపి, లేదా చెత్తాచెదారములను కాల్చి పొగబెట్టి వాటిని వాలకుండా చేయవచ్చు.

అన్నిటికన్న విమానంతో సంహారక ద్రవ్యములను చల్లడం మిక్కిలి ప్రయోజనకరమైన పద్ధతి. ఆఫ్రికాలో విమానాలతో మిడతలదండులను విజయవంతంగా ఎదుర్కొంటున్నారు.

నష్టం తగ్గించే వీలు

భారతదేశానికి 1926–31 కాలంలో వచ్చిన మిడతలదండువల్ల రు 10 కోట్లు విలువచేసే పైరు పాడైపోయాయి. 1950–55 కాలంలో వచ్చిన దండువల్ల రు 207 లక్షల నష్టం కలిగింది. అంటే రానురాను నష్టం తగ్గుతూవుందన్నమాట. ఇందుకు కారణం దేశవ్యాప్తంగా నూతన నిరోధకవిధానాలను అనుసరించడమే. (ఐ సి. ఏ. ఆర్)

పంచాంగం

మృగశిరకార్తె

తే 7-6-61 ది రాత్రి గం. 1.13 ని. లకు మృగశిరకార్తె ప్రవేశం. పూర్ణజల, అతివృష్టి.

షష్టాష్టకము

తే 17-6-61 ది మొదలు తే 6-8-61 ది వరకు కుజ, గురు, శనులకు షష్టాష్టకము. దేశపరిస్థితులు తీవ్ర ఆలజడిగా యుండగలవు.

మే నెల తిథులు

27 శని	ద్వాదశి	ఉ 11-34 గం వ.
28 ఆది	త్రయోదశి	ఉ 11-37 గం వ.
29 సోమ	చతుర్దశి	ఉ 11- 9 గం వ.
30 మంగళ	○ పూర్ణిమ	ఉ 10-12 గం వ.
31 బుధ	బ॥పాడ్యమి	ఉ 8-47 గం వ.

జూన్ నెల తిథులు

1 గురు	విదియ	ఉ 7- 1 గం వ.
	తదియ	రా 3- 7 గం వ.
2 శుక్ర	చవితి	రా 2-26 గం వ.

7-6-61 తేది వరకు రోహిణికార్తె వుండును.

— నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

చిత్రజగత్

మా మద్రాసు సినీవిలేఖరి 'చిత్రశర్మ'

చిత్రలోకాభిరామాయణం....

అగ్రశ్రేణి నటశేఖరుడు శ్రీ సి. యస్. ఆర్. ఆంజనేయులు సి. యస్. ఆర్. అనే మూడక్షరాలతో ముప్ఫై యేళ్లుగా నటకుడుగా ఘటికతనిపించుకున్న ప్రజ్ఞాశాలి. నాటకరంగంలో నాటుకేళి, సినిమా రంగంలో నీటుకేళిన మేటి!

ఇక్కడు 'కృష్ణకుచేల' (విడుదల కానున్నది) లో కుచేలుడుగా జీవించి అత్యంత ప్రతిభావంతంగా నటించాడని 'రషెస్' చూసినవారంటున్నారు. నటకులకు ఆదర్శం సి. యస్. ఆర్.

మంచి చదువరి, గాయకుడు, వక్త, చమత్కారి, కళాపాపురుషుడు.

'షష్టిపూర్తి అయినా అల్లంత దూరంలో వుందిగాని, ఇష్టిపూర్తి నాకు కనిపించనైనా కనపించటం' అన్నాడు ఆయన.

సంభాషణలకు తగిన మూఖాభినయం, పాత్రోచితమైన ఆహార్యాభినయాలు సి. యస్. ఆర్. గుణాలు. ఇవే పణాలుగా ఒడ్డి పందెం గెలుస్తున్నాడు సినీరంగచదరంగంలో సి. యస్. ఆర్!

* * *

జానకి, కృష్ణకుమారి అక్కచెల్లెళ్లు. జీవితంలో కాదు, అభినయంలోకూడా! ఆమాట ఆనోటా యీనోటా కాక వారినోటే విని పించడం చిత్రంగా వుంటుంది.

"మా చెల్లెలికి చొక్కాదశేని బిడియమూ నండి. ఇప్పటికీ గట్టిగా మాట్లాడాల్సొస్తే నత్తుర్ నత్తుర్ మంటుంది. చిన్న కృష్ణీంచీ అంతే. అందుకే నటిగాకూడా వినయం, వందనం చిందాడేపాత్రలే బాగా పోషించగలదు.

"మరి నేనంటేఅలా కాదు. మా నాన్న చిన్న కృష్ణీంచీ అనేవారు. నీవు మగాడివై పుడితే బావుండేదే—అని. నిజమే(ననిపిస్తుంది.)! నవరసాలూ నాకు చిన్ననాటినించీ చేస్తాలే, పిలిస్తే పలుకుతాయి. ఏరకం పాత్రనయినా ధరించగలను. ప్రేక్షకులూ ఆ నటన ధరిస్తున్నారు. కారణం చెప్పమగా, నవరసాలూ ఒక్కతీరుగా పలుకుతాయని.

"ఇంతకీ నటనకు అందం,గొంతూ వనికిరావు. వాటికీ నటన పనికిరాదు. నవరసాల్లో పిలిస్తే పలకనివొక్కటున్నా సరే, నటన రక్తికట్టదు, నటి జీవితం పరిపూర్ణంకాదు.

"మా కృష్ణ నాకు నిజంగా నే చెల్లెలు,నటిగా నేను దాని అక్కయ్యనే"

ఆ ధీరా భావ జానకి తాత్పర్యం.

* * *

పరమాత్మ ప్రసాదించిన 'పత్రీకొగార్మ' ఈ నాటికి ఈ ఏటికి మేటిదర్శకుడు అనిపించుకుంటున్నాడు. అతని తొలిశానుక 'భార్యాభర్తలు' భార్యలూ, భర్తలూ అందరూ మెచ్చుకుంటున్నారు. భార్యలు కాబోతున్న వారు, కాదలచుకోనివారు, భర్తలూ, కాని వారు, కాలేనివారు, పేరుకుమాత్రం వారూ, తీరుకుమాత్రం వారుకానివారు కూడా చాలా చాలా మెచ్చుకుంటున్నారు. చూసిన వారు మళ్లీ చూస్తున్నారు. తెలుగు చిత్రసీమలో అర్థింగా రికార్డులు అధిగమించిన చిత్రం 'భార్యాభర్తలు.'

అందులో కథాబలం, సాంకేతిక నైపుణ్యం, హాయి అయిన సంగీతం ఎలావున్నా ఉండక పోయినా ఉన్నది వినోదం. అది 'జనోదం' అయింది! జనామోదంతం అయింది.

పత్రీకొగార్మ అదృష్టవంతుడు.

* * *

"ఏమండీ లావు తగ్గాలంటే..."

అర్ధోక్తిలో ఆగిపోయింది సినీనటి దేవిక.

'కలావు నుండు తగ్గాలండీ...లావు అదే తగ్గుతుంది' అన్నాడు ఓమిత్రుడు.

"నిజమే...నటీనటులు మరీ నటీమణులు గుండా కాకుండా కాయకష్టం చేయవలసిన అవసరం ఎంతయినా వుంది.

అది నటనకాదు, అది కసరత్తు. శ్రమ తోనే వుంది. మనస్సునూ, దేహాన్నీ అదుపులోఉంచి స్వారీ చేయాలి. అప్పుడే శరీరమూ, అదిసాధనంగా వెలిగే కళా రాణిస్తాయి."

ఈ మాటలు మరో పెద్దమనిషి అన్నాడు.

ఒప్పుకుంది దేవిక.

అటువంటి శ్రద్ధ మహీరోలు నాగేశ్వరరావు, రామారావు నిత్యం తీసుకుంటారు. అందుకే మెరికల్లా వారు మెరుస్తున్నారు.

తెలుగు, తమిళ రంగాలలో అభినయించి జౌననిపించుకుని దేవిక ఇప్పుడు హిందీ జెమినీ చిత్రం "ఘరానావాన్"లో మళ్లీ వదినగారి పాత్ర నిర్వహిస్తున్నది.

చక్కని తెలుగు, తమిళాలతోపాటు చక్కని హిందీకూడా అలవరచుకుంది.

వీర, శృంగార, దుఃఖ, కరుణ రసాలకు నిధి దేవిక.

* * *

పాటివారితోపాటుగా నూటిగా విదేశ యాత్రలుచేసే చూసే అలవాటు పొరబాటుగాకూడా లేనటువంటి హీరో ఎన్. టి. రామారావు ఈ మధ్య విజయోద్యానంలో అన్నారు.

"సంవత్సరం వరకు నేను ఎటూ కదలడానికి వీలులేదు, ఎన్నో బాధ్యతలతో ఉన్నాను. నన్ను ఆశ్రయించుకున్న కార్యభారాలు, రాయబారాలు, అలావిడచి కరాయి దేశాలకు పరారుపోవడం నాకు నచ్చలేదు.

"రామాయణ గాథను వెండితెరకు తేవడమనే పవిత్రాశయం నాకూ, తమ్ముడు త్రివిక్రమరావుకూ ఉంది. అది నెరవేరాలి. అప్పుడు విదేశం! ముందు నాకు కావలసింది. స్వదేశమే!" అన్నారు శ్రీ రామారావు.

జగదేక వీరుడు

విజయా వారి రసనిర్భర జానపద చిత్రసీరాజనం 'జగదేక వీరుడు' నెమ్మదిగా హుందాగా రంగులతో, హంగులతో సుందరంగా తయారవుతున్నది. నూటికి ఎనభై వంతులు పూర్తి అయిన ఈ చిత్రంలో ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి, గిరిజ, రేలంగి, [illegible] పాల్గొంటున్నారు. సంగీతం పెండ్యాల. కెమెరా మార్కస్ బార్ట్లే, దర్శకుడు కె. వి. రెడ్డి. నిర్మాత నాగిరెడ్డి.



[illegible] సీతారామ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్, [illegible]

బుచ్చిరెడ్డిపాళెంలో దేవస్థానం భూములు ఇండ్ల నివేశములకు విక్రయము

కోవూరు తా॥ పన్యేకుమజరా బుచ్చిరెడ్డిపాళెం గ్రామములో, శ్రీ కోదండరామస్వామివారి దేవస్థానముకు చెందిన యీ దిగువ పనోదైన భూముల యిండ్ల నివేశములక్రింద ప్లాట్లు చేయబడివున్నవి. 9-6-61; 10-6-61; 11-6-61 తేదులలో ప్రతిదినం ఉదయం 8-00 గం॥ నుండి 11-00 గం॥ వరకు, మధ్యాహ్నం 3-00 గం॥నుండి సాయంకాలం 6-00 గం॥వరకు ఆయాభూములవద్ద ప్రతిప్లాటున్ను విక్రయమునకు పబ్లిక్ యేలము జరుపబడును. యేలములో పాటలు పెట్టదలచువారు ముందుగా సాల్వెన్సీ సర్టిఫికేటును దాఖలు చేసిన్నీ, యేలం ధరావతుక్రింద రూ. 200/-లు డిపాజిట్ చేసిన్నీ పాటలు పెట్టవలెను. యేలం పాట తీర్మానమైన వెంటనే పాట మొత్తములో ¼ (నాలుగవ) వంతు ప్రయాధనం చెల్లించి రసీదు పొందవలెను. విక్రయపత్రమునకు అగు స్టాంపు, రిజిస్ట్రేషను ఫీజు వగైరా యావత్తు ఖర్చులు కొనుగోలుదారే భరించుకొనవలెను. మిగత షరత్తులు, ప్లాట్లయొక్క విస్తీర్ణము మొదలగు వివరములను దేవస్థానం ఆఫీసులో తెలిసికొనవచ్చును.

—: భూముల వివరము :—

సర్వే నెం. 253/2బి మెట్ట యకరం 1-07 ట్లలో		లోకల్ ఫండ్ ఆస్పత్రికి ఉత్తరము-తూర్పు
తూర్పుపార్శ్వం నుదూరు	య 1—67 ట్లు	
సర్వే నెం. 1016/1బి మెట్ట	య 0—34 ట్లు	
కెరసి	య 1—41 ట్లలో	
23-1-61 విక్రయించిన 2 to 5 ప్లాట్ల భూములుగాక మిగతి ప్లాట్ల భూములు—		

—డి. యం. కె. రెడ్డి.

వంశపారంపర్యపు (మేనేజింగ్) ధర్మకర్త శ్రీ కోదండరామస్వామివారి దేవస్థానం, బుచ్చిరెడ్డిపాళెం, 22-5-61.

బందరు డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

O. S. No. 119 of 1960. E. P. No. 169 of 1960,

గమిని కృష్ణయ్య వగైరాలు ... —డిక్రిహోల్డర్లు.

యర్రపోతు దేవయ్య వగైరాలు —జడ్జిమెంటు డెటర్లు.

యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థి 12-6-61 తేదిన పగలు 10 గంటలకు లగాయతు యేలము వేయబడును.

కృష్ణా డి. కవుతరం సబు రి. వారి ఇలాకా మర్కొల్లు గ్రామంలో J. D. Rs. కు సంపూర్ణ హక్కుభుక్తములు కలిగిన స్వాధీనానుభవంలో వున్నటువంటిన్ని యీ నెంబరు దాక్రింద సైలు జప్తు కాబడినటువంటిన్ని యేలము కావలసిన ఆస్థివివరం:.

	పాతసర్వే	రీసర్వే	య. ట్లు.	య. ట్లు.	పల్లం	శిస్తు య. 1-కి	స. పాట
(1)	586/1	586/6	3—38 లో	2—00	,,	రూ. 20/-లు	3000/-
(2)	586/1	586/6	3—38 లో	1—29	,,	రూ. 20/-లు	1500/-
(3)	586/4	586/7		1—65	,,	రూ. 20/-లు	2000/-
(4)	586/4ఎ	591/7	0—84		,,	రూ. 20/-లు	1000/-
(5)	586/4బి	589/3	0—42		,,	రూ. 20/-లు	500/-

(1) [తూ] పమ్మెట రాఘవయ్య భూమి [ద] 1-వ J. D. R. భూమి [ప] పమ్మెట సత్యనారాయణ భూమి [ఉ] పంటకాలువ.

(2) [తూ] పమ్మెట రాఘవయ్యభూమి [ద] పమ్మెట సత్యనారాయణభూమి [ప] పమ్మెట సత్యనారాయణ భూమి [ఉ] యర్రపోతు మహాలక్ష్మమ్మభూమి.

(3) [తూ] పమ్మెట రాఘవయ్య భూమి [ద] J. D. Rs. తాలూకు భూమి [ప] పమ్మెట సత్యనారాయణభూమి [ఉ] పమ్మెట వెంకటేశ్వరరావుభూమి.

(4) [తూ] [illegible] వెంకటరత్నంభూమి [ద] కొల్లి గోవర్ధనరావుభూమి [ప] కోట మహాంకాళయ్య భూమి [ఉ] కొలపల్లి [illegible] భూమి.

(5) [తూ] పమ్మెట రత్తయ్య భూమి [ద] కొల్లి గోవర్ధనరావు భూమి [ప] పమ్మెట [illegible] రాఘవయ్య భూమి [ఉ] J D. Rs. భూమి.

[illegible] బాకీ [illegible] లేవు.

— [illegible] డిక్రిహోల్డరు ప అడ్వకేటు.

పండిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటెడ్
మదరాసు-17

పసిరికలు - కామెర్లు
భయపడవనిలేదు
డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకులపేట — నెల్లూరు.

సిటా - అశోక
స్త్రీలపాలిటి వరప్రసాదిని
శ్వేతరక్త ప్రదరము - బుతుశూలలు - బుతు బద్ధము - నడుమునొప్పి - నిద్ర లేకుండుట - బలహీనము - మున్నగు గర్భాశయ వ్యాధుల పోగొట్టి టానిక్కుగా పనిచేయును.
6 ఔన్సుల సీసా రూ. 2-50
12 „ „ 4-50
సి. ఆర్. గోపాల్,
ట్రంకురోడ్డు—నెల్లూరు



కుష్టు బొల్లి
సర్వ మేహ పొడలకు
గ్యారంటీ చికిత్స
వైద్యకాం
శ్రీ కృష్ణాశ్రమం - (స్థాపితం 1920)
హెడ్ ఆఫీసు: బ్రాంచి:
గోపాలపురం కాపువీధి.
తూర్పు గోదావరిజిల్లా, నెల్లూరు

గూడూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 5 of 60 E. P. 129 of 60.

యారాటి పోలారెడ్డి —వాది

కత్తిగొడుపు మునిరాజా —ప్రతివాది

యీ నెంబరు డిక్రీమొత్తం వగయిరాలు రాబట్టుకొనగలందులకుగాను ప్రతివాది తా॥ షెడ్యూలుదాఖలా సొత్తులను 5-6-61 తేది పగలు 11 గ॥లకు పైకోర్టువద్ద బహిరంగముగా వేలం వేయబడును.

—: షెడ్యూలు :—

(1) నె. ల. డి. యిలాకా రాపూరు సబ్ రి. డి. లో చేరిన రాపూరు తా॥ గుండవోలు పంచాయతీ యేరియాలో చేరిన గుండవోలు గ్రామంలో నె 26 రు పట్టాదాఖలా కోరు మాగాణి సర్వే నెం. 276/5 రు యె 1.86 సెం॥లలో ప్రతివాది అనుభవం భూమికి హద్దులు: [తూ] ఫారెస్టు రిజర్వు [ద-ఉ] కూరపాటి కాళంరాజు భూమి [ప] బీదరాజు వరప రాజు భూమి. యీ హద్దులలోకల యె 0.40 సెంట్లున్నూ మధురాదు క్రయం రూ 700/- లు.

(2) సదరు సబ్ రి. లో చేరిన గురిజిందపూడి శ్రోత్రియం గ్రామములో ప్రతివాది పెద్దలు సంపాదించి ప్రతివాది స్వాధీనానుభవములో యుండు గురిజిందపూడి బ్లాకు సర్వే నె 8 రు యె 13-78 ట్లులో ప్రతివాది అనుభవం భూమికి హద్దులు: [తూ-ఉ] గుండవోలు గ్రామంయొల్ల వాది తాలూకు భూమి [ద] గుండవోలుగ్రామంయొల్ల పెంగాణి మల్లారెడ్డి భూమి [ప] ప్రతివాది తమ్ముడు కత్తిగొడుపు మునిరాజాభూమి. యీ హద్దులలో కల యె 3-00 లున్నూ మెట్టభూమి. మధురాదు క్రయం రూ. 3000/-

— సి. రామారావు, వాది అడ్వకేటు.

కందుకూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 19 of 61 S. C. 136 of 56

యల్లంపల్లి పెదబసవయ్య —వాది

తాళ్లూరు లక్ష్మంగారు వగైరా —ప్రతివాద్లు

యీ నెంబరున ప్రతివాదులు తాలూకు యీ క్రింద వివరించిన షెడ్యూలుదాఖలా స్థిరాస్తిని 20-6-61 తేదీన పగలు 5 గ॥లకు పై కోర్టువారివద్ద బహిరంగ వేలము జరుగును.

—: షెడ్యూలు :—

కందుకూరు తాలూకా అయ్యవారిపల్లి గ్రామములో నె 32 రు పట్టాదాఖలా సర్వే నె 60/1 రు యె 1-66 ట్లు గల భూమికి హద్దులు:. [తూ] వలిశెట్టివారు [ద] ఆశాదీనం [ప] ఆశాదీనం [ఉ] వలిశెట్టివారు ఈ లోని భూమి యె 1-66 ట్లు యీ భూమికి పారుదలయ్యే కన్నెకాలువలో సీటికాలి వారి వుద్దులు కాల్వలు గట్లు వగయిరాల హక్కున్నూ సర్కారుపాట రూ. 100/- లు.

—వి. వెంకట లక్ష్మినారాయణరావు, వాది అడ్వకేటు.

రేపల్లె డి॥ ము॥ కోర్టులో

O. S. 317 of 49 I. A. 1850 of 60

తమ్మిన కుమారి మైనరైనందున తండ్రి సీతారామయ్య —పిటీషనర్లు-వాదులు

షబ్బరల్లీ బేగ్ సాహెబ్ గారి కుమారుడు అబ్దుల్ రహీమాన్ సాహెబు గారు, అద్దేపల్లి,

—రెస్పాండెంటు-2-వ ప్రతివాది

యీ నెంబరులో అర్ధ నిర్ధారణచేయించవని పిటీషనరు పిటీషను దాఖలుచేయగా పబ్లికేషను నిమిత్తం 5-6-61 తేదికి వాయిదా వేసినారు గాన పగలు 10 గం॥లు ఖుద్దునగాని వకీలు ద్వారాగాని అక్షేపణలున్న యెడల తెలుపుకోవలెను.

—మండలి సుబ్రమణ్యాం, పిటీషనరు అడ్వకేటు.

ఇదీ లోకవృత్తం

(3-వ పేజీ కొరవ)

వజర్ దూరమే దూరకూ గనకనూ, దానికి ఆస్థలికి తాటస్థ్య మూర్తియైన మార్షల్ టిటో అండదండలు లభించినవి గనకనూ ఈ ఉభయుల ఈ ద్యమానికి పెహూర్తి తక్కువ చేయూత నివ్వగలదని మా అభిప్రాయం.

• • •

క్యూబా నీతిపై కెన్నడీమీద పురారాకయులైన ప్రజాస్వామిక యువజనమండలిలో, భావుక పరిపంచంలో అరాభంగం వికటిత మైంది.

కాస్ట్రో పోకడనంతా యెవ్వరూ సమర్థించరు. కాని ఒక్కసంగతి గమనార్హం. అది రాజకీయజాడ్యంగాని సైనిక జాడ్యం కాదు. రాజకీయజాడ్యానికి రాజకీయచికిత్స అవసరం. మిలిటరీచికిత్స పనికిరాదు.

అంతేగాక అమెరికా ఖండమంతా అందులో కలిసిరావలెను. పైనుంచి కెనడా (ఉత్తర అమెరికా) క్రిందను మెక్సికో, కారబ్బియన్ దీవులసీమ (కేంద్ర అమెరికా), లాటిన్ అమెరికా (ద. అమెరికా) సీమలన్నీ రమారమి మెచ్చగలరీతిని అమెరికా వర్తించవలెను.

కాస్ట్రో తీసివేత కేవలం కెన్నడీచర్య కారాదు. అది సర్వఅమెరికాచర్య కావలెను. దీనికి గట్టిసంఘటన అవసరం. నూత్న రాజనీతి, రాజకీయప్రబోధం అవసరం.

ఇది చాల పెద్దపని. 'మియామీ' నుంచి 'హవానా' మీద దూకేంత సులభంగాదు.

• • •

సింహళ సమస్య ఒక వింత దృశ్యాన్ని అంతర్జాతీయ రాజకీయాలలో తెచ్చిపెట్టింది. అక్కడి తమిళుల ఉద్యమాన్ని ఇండియాలో ఎవరైనా ప్రోత్సహిస్తే సింహళ - భారత పరిభుత్వాల స్థాయిలో వడిచే మైత్రి చెడుతుందనీ, కాగా ఇంకొక దేశపు అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోరాదనీ భావిస్తూ మనం ఎవరమూ అధికంగా అందులో శ్రద్ధవహించలేదు.

సమయానికి రాజాజీ మనల్నందర్నీ మందలించాడు. ఇంకొక దేశంలో ఏమి జరిగినా జోక్యం నాస్తి అనే సిద్ధాంతంలోగల మహాపరియాదాన్ని ఆయన సూచించినాడు. (ఈ శీర్షికలో ఈ విషయమై లోగడ పలుమారు దీర్ఘమైన చర్చలు జరిగినవి.)

సర్వోదయపుర సమ్మేళనంలోని తన అధ్యక్ష భాషణంలో జయప్రకాశ్ జీ ఇంకొక సందర్భమై ఇట్టి హెచ్చరికచేసినాడు. పాకిస్తాన్‌పట్ల మన స్నేహభావాన్ని పెంచుకునే యత్నాన్ని ప్రశంసిస్తూనే, సరిహద్దు గాంధీ వంటి వారి నిర్బంధాన్ని 'జోక్యం నాస్తి' అనే సిద్ధాంతంమీద ఖండించక వుండడం సాధ్యం కాదన్నారాయన.

'జోక్యం నాస్తి' నిరంకుశులకు రాదారి చీటీ. ఈ పిచ్చి సిద్ధాంతాన్ని గంగలో కల్పనిది ప్రగతి శూన్యం.

• • •

లావోస్ – జెనీవాసభలో ఎట్లనో క్రిందా-మీదపడి ఏదో ఒక మార్గాన ఆ సీను గొడవను తొలగించేస్తారు. దానియందు ఎవ్వడెవరికీ శ్రద్ధవున్నట్లులేదు. ఆ సభ ముఖ్యంగా మైన కీలా వాలిలోనే బలాబలాలు చూచుకుంటారు.

—

ఇతర జిల్లాలు

(4.వ పేజీ కొరవ)

ఈ పాలీటెక్నిక్‌ను ఇతర తేయరాదని శ్రీ రామకుమారవర్మ నిరసనవ్రతం సాగిస్తున్నారు. ఈ సంస్థను విజయవాడకు మార్చరాదని కృష్ణా జిల్లాపరిషత్ తీర్మానించింది. ఉయ్యూరు పాలీటెక్నిక్‌ను విజయవాడకు మార్చవేయరాదని, నిరసనవ్రతంచేస్తున్న శ్రీ రామకుమారవర్మ దీక్షను విరమింపచేయుటకు ప్రభుత్వం కృషిచేయాలని, కృష్ణ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గంకూడ, నూజివీడులో సమావేశమై, తీర్మానించింది.

ఈ వ్యతిరేకాందోళనలో స్థానికులకేగాని, విద్యార్థులకు ప్రమేయం వున్నట్లులేదు.

విజయవాడ నీటి ఎద్దడి: ముఖ్యమంత్రివద్దకు రాయబారం

విజయవాడ పట్టణాభివృద్ధిసంఘం తరఫున ఆ సంఘాధ్యక్షుడు, శాసనమండలి వుపాధ్యక్షుడూ అయిన శ్రీ బి. సుబ్బరాజు, పట్టణాభివృద్ధిసంఘ సమావేశకర్త శ్రీ మల్లెల శ్రీరామమూర్తి, పార్లమెంటు సభ్యురాలు డాక్టరు కోమర్రాజు అచ్చమాంబ గారలు రాయబారం వెళ్ళి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యను కలుసుకొని గత 17 వ తేది ఒక నివేదికను సమర్పించారు. విజయవాడ నీటియెద్దడి నివారణకు తీసుకోనవలసిన సత్వరచర్యల గురించి వివరించారు. పబ్లిక్ హెల్త్ కార్యదర్శి శ్రీ యల్. యస్. గుప్త, స్థానికసంస్థలశాఖ చీఫ్‌యింజనీరును, సూపరింటెండింగ్ ఇంజనీరును, ప్రజారోగ్యశాఖాడైరెక్టరును కలుసుకొని నివేదికలు సమర్పించారు. విజయవాడ నీటిసరఫరా పథకాన్ని అమలుచేసేందుకు, జీవితభీమాసంస్థనుంచి అప్పుచేయుటకు పురపాలకసంఘానికి అనుమతి యివ్వాలని రాయబారవర్గం కోరారు. ఆనాటి సాయంత్రం ముఖ్యమంత్రి నివాసగృహంలో యీ విషయమై సమాలోచనలు జరిగాయి. పబ్లిక్ హెల్తు సూపరింటెండింగ్ యింజనీరు శ్రీ కొత్వల సుబ్బారావును తక్షణం విజయవాడ వెళ్ళి మోటారుఇంజన్లను బిగించి నీటిఎద్దడి తగ్గేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఆదేశించారు.

* * *

మంచినీటి సరఫరా విషయంలో హెచ్చింపురేట్లను వసూలుచేయకుండా, వినియోగదారులకు నీటిసరఫరాను నిలుపుదలచేయకుండా, విజయవాడ మున్సిపాలిటీకి తాత్కాలిక యింజెక్షన్ వుత్తరువును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ చంద్రశేఖరశాస్త్రిగారు జారీచేశారు. విజయవాడ రేట్ పేయర్లు వేసిన దావాపై యీ వుత్తర్వు గావించబడింది.

తిరుపతి క్రొత్త ఛేర్మన్

ఈ మాసారంభంలో తిరుపతి పురపాలక సంఘాధ్యక్ష పదవికి శ్రీ పి. మునిరెడ్డిగారు రాజీనామాచేయగా, యీ నెల 17 వ తేది శ్రీ జి. సి. సుబ్రహ్మణ్యంగారు క్రొత్త ఛేర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి అభ్యర్థిత్వాన్ని కౌన్సిలర్ శ్రీ పి. యస్. రామయ్య ప్రతిపాదించగా, మహమ్మద్ గౌస్ బలపరిచారు. నాటి కౌన్సిల్ సమావేశానికి వైస్‌ఛేర్మన్ శ్రీ వి. వెంకటమునిశెట్టి అధ్యక్షత వహించారు.

ఛేర్మన్ పదవికి శ్రీయుతులు పి. యస్. గురవారెడ్డి, డి. కృష్ణయ్య గారలుకూడ ప్రతిపాదింపబడినారు గాని, వారివారు పుపసంహరించుకున్నారు.

—

శివారెడ్డి పద్యాలు

లాండ్రిఫారం

మంత్రి పండవయ్య! మామాట వివవయ్య
పేదిబెట్టుకోకు పెద్దవాళ్ళ
కొట్టుకిచ్చుకొన కొట్లాట లెయనద్ది
గాండివానికొపది గమ్మగుండు.

ఎంతకాలమైందో ఏకాడు బుట్టిందో
వేదకవిము మనలా పెద్దచిన్న
ఆదినుంచివుంది అందుగ్గ ఒకస్కీమా?
శేవిపోవిశ్రమలు మానుకోండి.

కమర్షియల్ టాక్సు (నెల్లూరు)

క్రొత్తగిడ్డిగాద రస్తాలా మొసదాల
కాటనడ్డగింది మూటముళ్లె
గుంజి పెరికి లాగి గోలజేస్తున్నారు
చిక్కగుంది అడిగె దిక్కులేదు.

రష్యా ఆకాశయాత్ర

ఆంతరిక్షమందు ఆకాశయానంలా
పంచరించివచ్చి, పాత్యమెవరు?
వూరుచుట్టుదిరిగి వూరేగిరావచ్చు
మాకునమ్మకంల మాస్కాతంతు.

ఆదికాలమందు ఆకాశవీధుల్లా
నారదాదిమహులు నడిచివెళ్లి
తిరిగివచ్చెవాళ్లు త్రిజగాలు రెప్పాట్లా
యిదొకలెక్కపక్క యిడ్సిపారెయ్.

కోవూరు జండ

కోవకాశరంలా కోవూరుసత్రంలా
ఎవరొలెచ్చిట్టి కొత్తజండ
ఎన్నిరలకుయింక ఏడారిపైమంది
తీసిదాచిపెట్టు మూసిపోద్ది.

వేదమిత్రులార పిచ్చిసోదర్లార
ఎట్టబెండకొంక యెందుకిట్లు
ప్రాకులాడుతారు కడ్డార చెడ్డార
బ్రతుకులేదు చాని బార్నిబడితె.

కాంగ్రేసు మీటింగు

వెలదిపాలక్రితము వెల్లూరుశాలలా
కల్లెపాడు మూస్కా పట్టణంలా
జిల్లకాంగ్రెసోరు జేశారు మీటింగు
రవ్యదళముజార్ల రాళ్ళుబర్ల.

ఉషాపరిణయము

పెళ్లిబోపహాల్లా వేసింటిఅమ్మాయి
లాధిదాయకమ్ము పైటుకాఫి
పహుడు యింజనీరు వరవ్య బ్లూ బ్లాకు
రమ్యమైనమ్యాచి రంగుదేంది.

సంతోషవార్త

మంత్రి గోపలయకు మగబిడ్డ బుట్టాడు
పూర్వజన్మపుణ్యం పుట్టసేర
రాజ్యపథకువాళ్లె రాబోయ్యేకాలంలా
మాకుదార్లు, నిజమె అదొకమాట!

*** పల్లెలు ***

వాద్రిగారి దిన్నరు ఆహ్వానం 18తేది చేరింది
పేమిటండి అని ప్రశ్నిస్తున్నాడు ఒక అహనా
తుడు. అది పారపాటుగా వుంటుందిశేబ్రదర్!

ఆత్మకూరు పంచాయతీ

ఆత్మకూరు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీ
సరు, గుడూస్తాపై ధరాపహరణ ఆరోపణ
చేస్తున్నాడు శ్రీసుండాల ఆదినారాయణరెడ్డి
గారు. ఈవిషయం ఆధ్యక్షుడు శ్రీరమణారెడ్డి
గారుగాని, పంచాయతీ అధికార్లుగాని దీనిని
విచారణజేసి, యథార్థపరిస్థితినివివరించి, పొరు
లలో అపోహ పోగొట్టడం అవసరంగదా!

మనదేశం

(3-వ పేజీ కొరవ)

అమెరికా ఉపాధ్యక్షుడు

అమెరికా ఉపాధ్యక్షుడు లిండన్ జాన్సన్, పోప్ పీటర్‌సమ్, థాయిలాండ్ దేశాలను పర్యటన ముగించుకొని గతవారం స్వదేశానికి విచ్చేశాడు. జాన్సన్ వెళ్లిన అమెరికా అధ్యక్షుడు కెన్నడీవద్దనుండి పంచేకమును తీసికొనివచ్చి ప్రధాని శ్రీ నెహ్రూకు అందజేశాడు. జాన్సన్ రాకపంద ర్భంలో, అయన యిండియా ఆర్థికసమస్యలను అవగాహన చేసుకొని, యిండియాకు సహా యం అందజేయాలనే వుద్దేశ్యం కలదని యిండియాలోని అమెరికా రాయబారి గాల్ బ్రెయిత్ వివరించినప్పటికీ, జాన్సన్-నెహ్రూ లిరువురూ ప్రపంచ సమస్యలు – ముఖ్యంగా లావోస్ విషయం ప్రధానంగా చర్చించారు. ముస్మందు జరుగనున్న కెన్నడీ-నెహ్రూల పరామర్శలకు ముందుగా ఈ నెహ్రూ అభిప్రాయాలను అమెరికా పాలక వర్గానికి వివరించడంకూడ జాన్సన్ రాక వుద్దేశ్యమైవుండొచ్చు. జాన్సన్‌వెంట అమెరికా అభివృద్ధి బ్యాంకునిధి నిర్వహణాధికారి కెన్నడీ రావమరది స్టీఫన్ స్మిత్ కూడరావడం, వారూ చర్చలలో పాల్గొనడాన్ని బట్టి యిండియాకు అమెరికా సహాయం ప్రస్తావన కూడవచ్చి వుంటుంది. జాన్సన్ రాక యిండియా–అమెరికా మైత్రి పెంపొందించ డానికి దోహదకారి కాగలదు.

ముస్లిం సదస్సు

జమయత్ ఉల్ ఉలేమా హింద్ కార్య దర్శి మౌలానా హిఫ్జుర్ రహీమాన్ మరి కొందరు జాతీయ ముస్లిములు కలసి ఢిల్లీలో ముస్లిం సదస్సును ఏర్పాటు చేస్తున్నారు. కేరళ ముస్లింలీగు శాసన సభ్యులు, పార్ల మెంటుసభ్యులు మినహా, భారతదేశంలోని వివిధరాష్ట్రాలలోని 250 మంది ముస్లిం శాసన సభ్యులు, మరొక 250మంది హిందూ, సిక్కు క్రిస్టియన్ జాతీయవాదులు; కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు, కమ్యూనిస్టు, సోషలిస్టు, స్వతంత్ర పార్టీలవారునూడ యీ సదస్సుకు ఆహ్వానింపబడ్డారు. ఇటీవల జబ్బల్‌పూర్ సంఘటనల తర్వాత కొల్పోయిన విశ్వాస మును ముస్లిములలో పునరుద్దరించుటే యీ సదస్సు ముఖ్యోద్దేశ్యంగా చెప్పుతున్నప్ప టికీ, మరలా ముస్లిముల పాంస్కృతిక, మత వాంఛల ప్రమేయంతో యీ సదస్సుకు నూడ మత సంబంధమైన వేదిక వుండడం విచారకరమైన విషయం. ముస్లిం అల్ప సంఖ్యాకవర్గాలకు అన్యాయం జరుగుతున్నదనేవాదం యీసదస్సుచర్చలలో ఎటూకాక తప్పదు కాబట్టి, భారతదేశంపై పాకిస్తాన్ దుష్ప్రచారం చేయడానికి అవ కాశం కల్పించినట్లు కాగలదు. ఈ ముస్లిం సదస్సుకు కాంగ్రెసు అధ్యక్షుడు ఆశీర్వాదం యివ్వడం మరీ ఆశ్చర్యకరంగావుంది. మత తత్వాన్ని నిరోధించాలనే కర్తవ్యంతో మరొకవంగా మత తత్వాన్ని పాలు బోసి పెంచివట్లవుతుంది. ఆర్థిక, సాంఘిక కార్య క్రమాలను విస్తృతపరచవలసివుండు భారత దేశంలో కులమత తత్వ పార్టీల అస్తిత్వమే నశిస్తుంది. ఈసదస్సు దుష్ఫలితాలకు దారితీస్తుందిగాని కాంగ్రెస్ కోరుతున్న జాతీయ సమైక్యతాలక్ష్యానికి దోహదకారిగాకపడదం పండివాస్.

కర్నూలు సబుకోర్టులో

S. O. 288 of 60. E. P. 132 of 60.

చిత్రాల శేషయ్య —వాది.
బొమ్మన లక్ష్మీకాంతమ్మ —ప్రతివాది.

ఈనెంబరులోని వాది ప్రతివాది యివ్వ వలసిన పై డిక్రీక్రింద ప్రతివాది స్వాధీనంలో యుండే కేటు వద్దులేటిరెడ్డికాలూకు బన్నూరు గ్రామంలోని భూములను యాలమువకు కోరి వున్నాడు. ఏలం వాయిదా 19–6–61 తేదిన యున్నది. పవాలు చేయదలచినవారు వాయిదా రోజున పైకోర్టులో హాజరై పవాలు చేయవచ్చును. ఆస్తులవివరము వకీలుగారి ఆఫీసులో విచారించుకొనవలెను.

—ఆర్. సి. సుబ్బయ్య, వాదిఅడ్వకేటు.

మావిండితోట అమ్మబడును

* * *

కావలి – పెదపవని దారిలో 5-వ మైలు వద్ద దారివెంబడి వున్న పుహూరు 35 యెకరముల మావిండితోట అమ్మబడును. యెక్కువగా బంగినపల్లి మొదలైనరకాలున్నవి. పెద్ద కావిపున్నది. వివరాలకు:

గునుకుల వెంకయ్య,
C/o కొట్టె కామసదర్శయ్య,
పెద్దబజారు — నెల్లూరు.

పంచాయతీ సమితి - తాళ్లూరు - నెల్లూరుజిల్లా

ఫర్నీచరు సప్లయికి టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా, తాళ్ళూరు పంచాయతీ సమితి:. (a) కార్యాలయము యుపయోగార్థము (b) ఆర్టిషిసియలు యిక నెమినేషన్ పెంటరుకొరకును (c) రూరలు కమ్యూనిటీ వర్కు షాపునకొరకును 30–6–61 తేదిలోగా సప్లయిచేయుటకు క్రింద పమూదుచరిన ఫర్నీచరు కొరకు సీల్డు టెండర్లు 12–6–61 తేది మధ్యాహ్నం 2 గం॥ మొదలు పా॥ 4 గం॥ వరకు తాళ్ళూరు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచేత సమితి ఆఫీసులో యీ టెండర్లు స్వీకరింపబడి, ఆ తేది పా॥ 5 గం॥కు తెరవబడును. టెండర్లు పంపగోరువారు రూ. 100/- లు (నూరురూపాయలు) ధరావతు తాళ్ళూరు పంచాయతీ సమితి ఫండుకు, దరిని పబ్లిక్‌రీటరీలో గాని లేక మనియార్డరుద్వారా బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారికిగాని చెల్లించి, రసీదు టెండరుకు జతపరచవలెను. నిరాకరింపబడిన టెండరుదార్లకు ధరావతు ధరఖాస్తుపై వాపసు చేయబడును. అంగీకరింపబడిన టెండర్లకు ధరావతు సప్లయి పూర్తిఅయిన తదుపరి వాపసు యివ్వబడును. ధరావతుపై ఏలాటి వడ్డీగాని చెల్లింపబడదు. టెండరు అంగీకరించుటకుగాని, నిరాకరించుటకుగాని పర్యవేక్షణ పమితికి యున్నవి. యీ పామానులు తాళ్ళూరు పంచాయతీ సమితి ఆఫీసులో అందజేయవలెను.

ఫర్నీచరు వివరం:	కావలసినసంఖ్య:	సైజు:
(a) ఆఫీసు యుపయోగార్థము:-		
(1) చేతుల్ర ఆల్మైరాలు (కాలుగు అరలు)	2	6'X3'X1½'
(2) చేతుల్ర ఆల్మైరాలు (మూడు అరలు)	4	4'X2½'X1½'
(3) స్టీలు టపాలు పెట్టెలు	2	1½'X10"X10"
(4) చేతుల్ర రికార్డు రాకులు (మూడు అరలు)	6	4'X4'X1½'
(5) చేతుల్ర టేబిల్సు (రెండు డ్రాయర్లు గలవి)	4	3'X2½'X2'
(6) చేతుల్ర పైపిట్ట కుర్చి	1	స్టాండర్డు
(7) చేతుల్ర టేబిలు (డ్రాయరు లేకుండా)	1	4½'X2½'X2½'
(8) చేతుల్ర ఆల్మైరాలు (3 అరలు) లోపల తగరపురేకు వేసినవి	2	5'X3'X1½'
(9) చేతుల్ర కేబిలు	4	1½'X1'X½'
(10) రత్తడ కేట్సు చేతరు బాస్కెట్లు	10	(రూపాలపైలా)
(11) స్టీలు ట్యూబులరు చెయిర్సువిత్ ఆర్మ్‌సువిత్ ప్లాస్టికు సీటు 2 కాకు	36	స్టాండర్డు
(12) చేతుల్ర అసెంబ్లీ టేబులు	1	స్టాండర్డు
(13) చేతుల్ర రికార్డు బాక్సులు	6	2½'X1½'X1½'
(14) హెూక్కులిను బ్రెస్కిలు	1	స్టాండర్డు
(15) డెస్పాచ్ పిచ్ హోపైట్లు (స్టాండుతోటి)	1	3'X2'X1½'
(b) ఆర్టిషిషియలు ఇక నెమినేషన్ పెంటరుకొరకు:-		
(1) చేతుల్ర డ్రెస్సింగు టేబులు	1	4½'X2½X'2½'
(2) చేతుల్ర డిస్సెన్సింగు టేబులు	1	6'X3¾'X3'
(3) చేతుల్ర ఆల్మైరాలు (అరలు మూడు : తలుపులు ఆద్దముతో బిగింపవలెను)	2	6½'X2½'X1½'
(4) చేతుల్ర కుర్చీలు (బగ్ వ్రూపు)	7	స్టాండర్డు
(5) చేతుల్ర టేబిల్సు (ఒక డ్రాయరు)	2	3'X2'X2½'
(6) చేతుల్ర లాంగు బెంచీలు	3	6'X1¾X1½'
(7) చేతుల్ర ఆల్మైరాలు (మూడు అరలు)	2	5'X3'X1½'
(8) చేతుల్ర టేబిల్సు (రెండు డ్రాయర్లు)	2	3½'X2½'X2½'
(9) చేతుల్ర స్టూల్సు	4	1½'X1¼'X1½'
(c) రూరలు కమ్యూనిటీ వర్కు షాపునకు:-		
(1) చేతుల్ర టేబిలు (రెండు డ్రాయర్లు గలవి)	1	3½'X2½'X2½'
(2) చేతుల్ర కుర్చీలు (బగ్ వూపు)	2	స్టాండర్డు
(3) చేతుల్ర ఆల్మైరా పెద్దవి (కాలుగు అరలు)	1	6'X3'X1½'
(4) చేతుల్ర ఆల్మైరా చిన్నవి (మూడు అరలు)	1	4'X3'X1½'
(5) చేతుల్ర రికార్డు రాక్సు	1	2½'X1½'X'½'

తాళ్ళూరు, 20.5.61

—జి. ఆదినారాయణరెడ్డి,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు.

హైదరాబాదు లేఖ

సచివాలయ రాజకీయాలు : నగరాభివృద్ధి పథకాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికిగూడ విదారు అంతస్తుల సచివాలయ భవనం నిర్మించుకోవాలనే కాంక్ష బయలుదేరి చాలాకాలమైంది. హిమాచల ప్రదేశ్ ప్రభుత్వం పదంతస్తుల భవనం, కల్కత్తా బెంగాలు అరంతస్తులమేడ, పంజాబ్ ప్రభుత్వం మరో మిన్నంటే మహాలు సచివాలయాలకోసం నిర్మించుకోగా లేనిది ఆంధ్రప్రదేశ్ మాత్రం ఎందుకు మహామహాలు నిర్మించుకోరాదు అనే ప్రశ్న బయలుదేరింది. రెండు సంవత్సరాలక్రితం మహాడంబరంగా బయలుదేరిన యీ ప్రశ్న యింకా చిక్కుప్రశ్నగానే ఉండిపోయింది. వాస్తుకారి, వాస్తాటి నానకు పెట్టిన సామ్మగిదా?

శ్రీ సంజీవరెడ్డిగారు కాంగ్రెస్ అధ్యక్షపదవి స్వీకరించాక ముఖ్యమంత్రి పదవికి రాజీనామా యివ్వకముందే యీ ఆలోచన రావటం, పగరంలోనే అనేక ప్రాంతాలను, స్థలాలను పరిశీలించి, చిట్టచివరకు ఇప్పటి సచివాలయం పరసనే, హుస్సేన్‌సాగర్ చెరువుగట్టున, నూతన గాలిగోపుర భవనాన్ని (అరంతస్తులమేడను) నిర్మించడానికి నిర్ణయం గూడా అయిపోయింది. అప్పట్లో శంకుస్థాపనకు ముహూర్తంగూడా నిశ్చయమైంది. కీర్తిశేషులు గోవిందవల్లభపంత్ చేతిమీదుగా శంకుస్థాపన జరిపించడానికిగూడా నిర్ణయమైపోయింది. అన్నీ అనుకున్నట్లు నడిచిపోయినట్లయితే, సంవత్సరంక్రితం గతమే నెలలోనే, శంకుస్థాపన జరిగి, యీపాటికి నూతన సచివాలయ భవన నిర్మాణం కొంతవరకు జరిగిపోయియుండును.

కాని విధి అన్యథా లిఖించియుండ, మానవ కృషి ఫలించునా? అంధ్రులు ఏకార్యం తలపెట్టినా, అదేమిఖర్మమోగానీ, ఎవరికి యిష్టమున్నా, లేకున్నా, అందనికి రాజకీయరంగులు వస్తాయి; క్రమంగా అది రాజకీయాలతోనే పెనవేసుకుపోతుంది. ఇక అటువంటప్పుడు రాష్ట్రరాజకీయాలకు "అష్టాలయమైన సచివాలయం" రాజకీయవిదూరం కావటం సులభమా? అసలది సాధ్యమా?

సంజీవరెడ్డి మంత్రివర్గం రాజీనామాయివ్వ, సంజీవయ్య మంత్రివర్గం ఏర్పడిఏర్పడటంతో, అప్పటి రాజకీయ వాసనలనుబట్టి మున్ముందుగా శ్రీ పంత్‌జీ శంకుస్థాపన ప్రతిపాదనకు స్వస్తిచెప్పారు. కారణం యింకా సచివాలయ నిర్మాణానికి స్థలనిర్ణయం నిశరంగా తేలలేదన్నారు.

దానితో మొదలైంది సచివాలయ రాజకీయం.

మాసాబ్‌టాంక్ అవల, సరోజినీదేవి నేత్రవైద్యాలయం పరిసరాలలో కొన్ని వందల యకరాల ఖాళీస్థలం వున్నదనీ, అక్కడైతే సచివాలయానికి, సచివాలయ సిబ్బంది యిండ్లకు సరిపోతుందనీ, ఆస్థలంలో కొంత ప్రభుత్వానిదేఅని, కావలసిన మిగతాస్థలంగూడా చౌకగా దొరుకుతుందని అనుకున్నారు. నగరానికి వెలుపలగా ఇతరప్రపంచంతో సంబంధం లేకుండా, ప్రశాంత, ఏకాంతవాసంలో సచివాలయం నురుకుగా పనిచేయడానికి వీలవుతుందని అనుకున్నారు. ఆ స్థలాన్ని ముఖ్యమంత్రి రెండు మూడు సార్లు, ఆర్థికమంత్రిగూడా ఒకటి రెండుసార్లు సందర్శించి, భేష్‌అంటే భేష్ అనుకున్నారు. ప్రతిపాదితస్థలంలో భవన నిర్మాణానికి ప్రాథమిక ప్లానులుగూడా టౌన్ ప్లానర్ సిద్ధపరచాడుగూడా. అంతా అయిపోతూవున్నదనే అనుకున్నారు. ప్రతిపాదిత సచివాలయస్థల పరిసరాలలో వందలాది యకరాలస్థలం, అలకాపాలవా లేకుండా పడివున్న ముస్లింజాగీర్దార్ల ఖాళీస్థలాల పుణ్యం పుచ్చుకొనదలుకున్నారు. ఇంతలో ఏ మూలవిరాట్టుకు, ఏ భక్తిపరుని కానుక పలాంఘంగా ముట్టలేదో; ఏ కపటోపాసకునిపై ఏ దేవునికి కోపంవచ్చిందో, అన్నింటికి మూలకారకుడగు యే 'అల్లా'కు ఆవేశం వచ్చిందో, ఆ లోగుట్టంతా పెరుమాళ్లుకే ఎరుక. కాని సరోజినీదేవి వైద్యాలయ పరిసరప్రాంతం తిరిగి మూలకుపోయింది. అదంతా మూన్నాళ్ల ముచ్చటపు వెలుగైంది.

ఇక పదండి పదండని బేగంపేట వద్దకు వెళ్దామనుకొంటున్నారు. ఇదయితే మంత్రులకు కార్యాలయంఅందిపుచ్చుకున్నట్లుగావుంటుంది. అవునుమరి సచివాలయం సచివుల ఆలయమే గదా?

బేగంపేట అయితే జంటనగరాలకు గూడా అందుబాటులో వుంటుందంటారు. విమానాలలో వచ్చిపోయేవారికి గూడా అంది పుచ్చుకున్నట్లుంటుందంటారు. సిబ్బందిభవనాలకుగూడా ఖాళీస్థలం కొనిచేయడానికి లభ్యమౌతుందంటారు. కాని బేగంపేటలో ఆరంతస్తులమేడ కట్టడానికి విమానాశ్రయంవారు ఆక్షేపణ తెలుపుతారు. విమాన ప్రమాదాలకు అది కారణంకావచ్చునని వారి భయం, ఈ విషయాన్ని సాంకేతికజ్ఞులు పరిశీలించి నిర్ణయించవలసిందే.

ఇది ఇట్లావుంటే, యిపుడు అన్ని సచివాలయంప్రక్కనే, చెరువులో కట్టనున్న ఖాళీ

—కొరవ 7-వ పేజీలో.

సమితులు - సమాజసేవ

(5-వ పేజీ కొరవ)

వారు, తమ అభిమతాన్ని సమితి అధ్యక్షునికి తెలియజేసి, వారు అవకాశమివ్వనప్పుడు నిరసనగా నిష్క్రమించివుంటే, అప్పుడు ఆబాధ్యత అధికారవర్గంమీద వుండేది. కాని ప్రతిపక్షం వారు ప్రారంభంలోనే వాకౌట్‌కు పూనుకున్నందువల్ల, వీరు యీ కార్యక్రమాన్ని ముందే నిర్ణయించుకొని వచ్చారని అనుకోవలసి వుంటుంది. వాకౌట్లతో ప్రారంభమైన వీరిసేవ, సమితిద్వారా ఆయాపంచాయితీలకు యెంతమాత్రం వుపకరిస్తుందో వూహించదగి వుంటుంది. స్థాయిసంఘాలలో ప్రతిపక్షానికి స్థానమివ్వని శ్రీ చంద్రశేఖర రెడ్డిగారి వైఖరి యెంత సమర్థనీయంగాదో, ప్రారంభ సమావేశంలోనే వాకౌట్లు ప్రారంభించిన ప్రతిపక్షంవారిచర్య అంత గర్హణీయం. ఇకముందైనా ప్రతిపక్షం వారి సహకారానికి శ్రీ చంద్రశేఖరరెడ్డి ప్రయత్నించడం, ప్రతిపక్షంవారు అధికారవర్గంతో కృషిచేసి సమితిసేవకు పూనుకోవడం అభిలషణీయం.

శ్రీ చంద్రశేఖరరెడ్డి మాత్రం యీ ప్రయత్నానికి అప్పుడే పూనుకున్నట్లున్నది. సమితి ప్రారంభోత్సవ [illegible] శ్రీ చంద్రశేఖరరెడ్డి [illegible] శ్రీ [illegible] రెడ్డి [illegible] రెడ్డి [illegible] [illegible] మాట్లాడి [illegible]

విధానం - స్పోర్టివ్‌గా వ్యవహరించాలేగాని, యిలాంటి వైఖరి అనుచితంగా వుంటుంది. శ్రీ రాజారాంరెడ్డిగారు తన యీ వైఖరిని మార్చుకొని, విశాలభావంతో లౌకికంగా వ్యవహరించగలరని ఆశిస్తాము.

వివిధ స్థాయీసంఘాలకు సభ్యులఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. వివరం:-

వ్యవసాయం:- గణకర్తి మార్కండేయ నాయుడు (చిట్టమూరు), నేదురుమల్లి స్వామిరెడ్డి (కోట్లపాడు), వేణంబాక చంద్రశేఖర రెడ్డి (జరుగుమల్లి), పాలిచర్ల దశరథరామరెడ్డి (చిట్టేడు), వాకాడు పుట్టారెడ్డి (గునపాడు పాలెం), వేణంబాక వెంకట్రామరెడ్డి (జరుగుమల్లి).

సహకారం:- యరగాటుపల్లి కృష్ణారెడ్డి (వాలమేడు), పంగూరు బాలకృష్ణారెడ్డి (గునపాడు), పెళ్లూరు సుందరరామరెడ్డి (కొండూరు), పోచారెడ్డి పిచ్చిరెడ్డి (ఎల్లసిరి), తమ్మాల నరసింహారెడ్డి (నెల్లూరుపల్లె), తేరంరెడ్డి శేషురెడ్డి (తిన్నెలపూడి).

విద్య:- కోడివాక పక్కీరయ్య (కల్లూరు), దువ్వూరు సుబ్బరామరెడ్డి (బాలిరెడ్డిపాలెం), బుర్లా కోదండరామరెడ్డి (యరగాటుపల్లె), గండవరం వెంకటసుబ్బారెడ్డి (కోటపురం), కోవూర్ల వెంకటసుబ్బమ్మ (కోట), ఆరణి శేషురెడ్డి (కుడుగొండ)

రోడ్లు:- తిరుపతి బలరామయ్య (మట్టింబాక), జి. సుందరరామానాయుడు మద్దాలికండ్రిగ), పుచ్చలపల్లి గోపాలరెడ్డి (మెట్టు), పి. సుబ్బరామరెడ్డి (పల్లంపర్తి), నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి (వాకాడు), యదనపర్తి మునిరెడ్డి (గునపాడు)

ఆర్థికము:- పెనుబోలు వెంకటరామరెడ్డి (కొత్తపాలెం), ఆకంవాసుదేవయ్య (గూడలి), యదనపర్తి వెంకురెడ్డి (వడిచేడు), తూపిలి రామరాఘవరెడ్డి (వంజివాక), పెనుబోలు వేణుగోపాలరెడ్డి (కొత్తపాలెం), బుర్లా వెంకటరమణారెడ్డి (బాలిరెడ్డిపాలెం)

ప్రతికమిటీలో నలుగురు సమితిసభ్యులు, యిద్దరు యితరులు వున్నారు. అధికారరీత్యా సమితి అధ్యక్షుడు ప్రతికమిటీలో సభ్యుడుగాను, అధ్యక్షుడుగాను వుంటాడు.

—ఓ. వి.

వార్తలు - వ్యాఖ్యలు

(2-వ పేజీ కొరవ)

అవకాశంగాని వుండదు. అందువల్ల ఈయువకుల వుద్యమకర్తలు సూచన ఆచరణలో సాధ్యమయ్యేది కాదు. ఇక ఈయువకులలో ప్రయివేట్ పాలిటెక్నిక్ నెలకొల్పుటకే ప్రయత్నమే మిగిలివుంటుంది. ఇప్పటికే స్థలము, భవనములువున్నవి. ఇతరదాతలు ముందుకువచ్చినపుడు జిల్లా పరిషత్తుగూడా ఆ కృషికి తోడ్పాటునివ్వగలదని శ్రీ చల్లపల్లి రాజా ప్రకటించారు.

కావున శ్రీ వర్మగారు దీక్షను విరమించి, జిల్లా కాంగ్రెస్ నాయకుల, శాసనసభ్యుల సహకారంతో శేరాక పాలిటెక్నిక్‌ను యీ సంవత్సరమే ప్రారంభింపజేసుకొనుటకు ప్రయత్నించడం వుచితంగా వుంటుంది. వీరి యీ ప్రయత్నానికి ఆంధ్రప్రభుత్వంగూడా తగిన సహాయ సహకారాలివ్వడం ధర్మం.

ఈ చిన్న విషయాన్ని ఒక పెద్దసమస్య చేసి, ఉద్రేకాలు పెంచి, అనావశ్యక పరిణామాలకు అవకాశం కల్పించవద్దని వర్మగారిని, కార్యాచరణ సంఘంవారిని కోరుతున్నాము.

విద్యార్థులకు ఉచితభోజనం

కాళిదాస, సాంఘిక సంక్షేమ, బి సి. బాలుర హాస్టలు నెల్లూరుపల్లి - కొత్తపాళెము - గూడూరు తాలూకా:-

పెనుబోలు సుబ్బారెడ్డిగారి సంస్మృతి సెకండరీ పాఠశాలలో మొదటిఫారములో ప్రవేశించిన పేదవిద్యార్థులు, నిమ్నజాతి విద్యార్థులకు - శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డిగారి నిర్వహణ క్రింద నడుపబడు ఈ హాస్టలునందు ఉచిత భోజనవసతి కల్పించబడును.

యీ పాఠశాల, హాస్టలులో చేరగోరు విద్యార్థులు 8-6-61 తేది సాయంత్రమునకు కొత్తపాళెమునకు హాజరు కావలయును. 9-6-61 తేదిన ప్రవేశ పరీక్షలు జరుపబడును.

—నేదురుమల్లి వెంకటకృష్ణారెడ్డి,
సెక్రటరి.

అవనిగడ్డ డి॥ ము॥ కోర్టులో

బెజవాడ డి. ము. కోర్టు ఫైలు

O. S. 676 of 51. E. P. 9 of 60.

తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి —D. H. R.

బొందలపాటి శివరామకృష్ణ —J. D. R.

యీ నెంబరు డిక్రీలాక్రింద జప్తు చేయబడిన J. D. R. తాలూకు యీ దిగువ షెడ్యూలు దాఖలాఆస్తి 12-6-1961 తేదిన యేలము వేయబడును.

షెడ్యూలు:- కృష్ణా డి॥ చల్లపల్లి సబు రిజిస్ట్రారువారి యిలాకా దాలిపర్రు గ్రామం లోని ఆస్తివైనం - వేరిపల్లం:-

(1) ది సర్వే డి. నె 134/1 రు యు 0-80 సెంట్లుకు హద్దులు:- [తూ] యీ నెంబరులో యు 0-77 ట్లు 2-వ అయిటం [ద] బొందలపాటి రాఘవయ్య పల్లం [ప] బొందలపాటి సుబ్బయ్య పల్లం [ఉ] డిటో. కోర్టువారి పాట రూ. 650/- లు.

(2) ది సర్వే డి. నె 134/2 రు యు 0-77 సెంట్లుకు హద్దులు:- [తూ] దోనెపూడి వెంకటేశ్వర్రావువగైరాలు పల్లం [ద] బొందలపాటి రాఘవయ్య పల్లం [ప] యీ నెంబరులో 1-వ అయిటం [ఉ] బొందలపాటి సుబ్బయ్యపల్లం. కోర్టువారిపాట రూ. 650/-

(3) ది సర్వే డి. నె 159/5 రు యు 1-20 సెంట్లుకు హద్దులు:- [తూ] బొందలపాటి లీలాకృష్ణయ్య వగైరాలు పల్లం [ద] రావి వెంకయ్య పల్లం [ప] బొందలపాటి సరస్వతమ్మ పల్లం [ఉ] బోదె. కోర్టువారిపాట రూ. 1000/- లు.

(4) ది సర్వే డి. నె 162/1 రు యు 0-29 సెంట్లుకు హద్దులు:- [తూ] బొందలపాటి లక్ష్మయ్య పల్లం [ద] పంటబోదె [ప] బొందలపాటి లీలాకృష్ణయ్య [ఉ] దోనెపూడి సూర్యావతమ్మ పల్లం. కోర్టువారి పాట రూ. 250/- లు.

షరా:- యికాంబరెన్సు ఏమియులేవు.

—కొల్లపర్తి నరసింహారావు,
డి. హా. వకీలు.

బనగానిపల్లె డి. ము. కోర్టులో

E. P. 226 of 60 S. C. 61 of 59

దుర్భా వెంకటరెడ్డి —వాది.

తూర్పువాటి వెంకటరెడ్డివగైరా—ప్రతివాదులు.

యిందువల్ల యావన్మందికి తెలియపరచడమేమనగా:- 14-6-61 తేదిన పై కోర్టున్న ప్రతివాదులకు చెందినటువంటి కోవెలకుంట్ల తాలూకా అవుకుగ్రామంలోవున్న (ఇ. పి.) షెడ్యూల దాఖలా భూమిని, పై కోర్టులో పగలు 11 గంటలకు బహిరంగముగా యేలం వేయబడును. ఆస్తి వివరం వాది అడ్వకేటుగారి ఆఫీసులో విచారించవలెను.

—యం. బలరామిరెడ్డి-వాదిఅడ్వకేటు.

Edited, Printed and Fublished by N. Sree Ramamurthy atThe Zamin Ryot Press, 170 Thipparajuvari Street, Nellore.